



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 18 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 120 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

- అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



హైదరాబాద్,జూలై17(( (అక్షరంన్యూస్) రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని

➢ మిగతా 2వ పేజిలో..

# రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పుకోవాలి



- రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు
- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

హైదరాబాద్,జూలై17 ((అక్షరంన్యూస్) : రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

➢ మిగతా 2వ పేజిలో..



## ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు పర్యటన

**అమిత్‌షాతో మాత్రమే చర్చలు**

న్యూఢిల్లీ,జూలై17( ( (అక్షరంన్యూస్)

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ఢిల్లీ పర్యటన ముగిసింది. మంగళవారం సాయంత్రం ఆయన ఢిల్లీకి వెళ్లారు. రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఉదయం సీఎం అధికారిక నివాసం(1, జన్‌పథ్)లో పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు చంద్రబాబు తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని వెల్లడించారు. అస్తవ్యస్థ నిర్వహణ, అవినీతి కారణంగా ఏపీ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని చంద్రబాబు తెలిపారు. 2019-24 ఆర్థిక సంవత్సరాల మధ్య మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పి, అస్థిరమైన అప్పులను వివరిస్తూ విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలను అమిత్ షాకు వివరించానని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏపీలో ఎన్డీఏకు అనుకూలంగా తీర్పునిచ్చారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెడతాయని చంద్రబాబు ట్వీట్ చేశారు. పర్యటనలో సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కే. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని చిన్ని తదితరులు ఉన్నారు. కాగా..

➢ మిగతా 2వ పేజిలో..

## చురుకుగా మహా గణపతి పనులు

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

హైదరాబాద్,జూలై17(( (అక్షరంన్యూస్)

ఖైరతాబాద్ మహా గణపతి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. ఈ ఏడాది గణేశ్ నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మహా గణపతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితికి స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. రెండు కమిటీ ఆలోచనలను పరిగణలోకి తీసుకున్నామన్నారు. అందరూ

➢ మిగతా 2వ పేజిలో..

## వైసీపీ అరాచక పాలన కారణంగా దివాళా

- అన్ని రంగాల్లో వెనకబడి పోయిన రాష్ట్రం
- సంపద సృష్టికి సిఎం చంద్రబాబు కృషి
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు
- ఢిల్లీలో బిజీగా ఉన్న మంత్రి సత్యకుమార్



➢ మిగతా 2వ పేజిలో..

## వేగంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు

- రూట్ మ్యాప్ తయారు చేశామన్న ఉత్తమ్
- నీటిపారుదల అధికారులతో సుదీర్ఘ సమీక్ష



హైదరాబాద్,జూలై17((అక్షరంన్యూస్)

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటిపారుదల శాఖ రూట్ మ్యాప్ తయారు చేశామని ఆ శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు, రంగారెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టల పురోగతితోపాటు నిర్మించాల్సిన ప్రాజెక్టులపై జలసౌధలో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జతోపాటు పలువురు అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణా బేసిన్ పరిధిలోని

➢ మిగతా 2వ పేజిలో..



## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వవరకు నిద్రపోము

- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్టాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు


సంగారెడ్డి,జూలై17((అక్షరంన్యూస్)

పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో

➢ మిగతా 2వ పేజిలో..

## ఆల్మట్టి గేట్లు ఎత్తివేత

**కేరళను వదలని వర్షాలు**



బెంగళూరు,జూలై17( (అక్షరంన్యూస్) : కృష్ణానది పరివాహకగా ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణానదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ నిండుకుండలా తలపిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 129టిఎంసీలు కాగా.. ఇప్పటికే 100 టీఎంసీలకు చేరుకుంది. రాగల నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో అధికారులు ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ తెలుగు రాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి భారీగా వరద చేరుకుంటోంది. నారాయణపూర్ ప్రాజెక్టులో కూడా 37టీఎంసీల పూర్తి స్థాయి నిలువ సామర్ధానికిగాను 28టిఎంసీల నీరు నిలువ ఉంది.దీంతో ఈరోజుతో నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్‌కు నీటిని వదలనున్నారు. మరోవైపు కేరళలో భారీ వర్షాలు కురుస్తుండటంతో భారత వాతావరణ శాఖ

➢ మిగతా 2వ పేజిలో..

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

➢ మిగతా 2వ పేజిలో..

# పార్టీ మారిన వారిని మాజీలు చేసే వవరకు నిద్రపోము

➢ మొదటి పేజి తరువాయి

కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతర్ం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్దతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హామీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

# వైసీపీ అరాచక పాలన కారణంగా దివాళా

- అన్ని రంగాల్లో వెనకబడి పోయిన రాష్ట్రం
- సంపద సృష్టికి సిఎం చంద్రబాబు కృషి
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు
- ఢిల్లీలో బిజీగా ఉన్న మంత్రి సత్యకుమార్

న్యూఢిల్లీ,జూలై17(( (అక్షరంన్యూస్)

వైసీపీ అరాచక పాలన కారణంగా రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబడిందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. తాము సంపద సృష్టిస్తున్నామని.. అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపట్టామని వివరించారు. సంపద సృష్టికి కొంత సమయం పడుతుందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాజకీయ వివక్ష లేకుండా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. వైకాపా నేతలు అధికారం కోల్పోయి 2 నెలలు కూడా కాకముందే మైండ్ గేమ్ ఆడుతూ రాజకీయ విమర్శలు చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా వ్యవహరిస్తున్నారు. జీతాలు ఇవ్వాలి కాబట్టే కొంత అప్పులు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంత్రి సత్యకుమార్ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ ను సత్యకుమార్ బుధవారం కలిశారు. ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించామని అన్నారు. సంస్థాగతంగా పార్టీ విస్తరించేందుకు ప్రయత్నాలు చేయాలని చూస్తున్నామని వివరించారు. జాతీయస్థాయిలో అధ్యక్ష మార్పులుంటాయని చెప్పారు. ఏపీలో మార్పులు ఉంటాయా లేదా అన్నది తాను చెప్పలేనని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులను వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించానని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఐదేళ్లుగా రాష్ట్రంలో ఆరోగ్య విభాగాన్ని భ్రష్టుపట్టించిన విధానాన్ని కూడా వివరించానని చెప్పారు. 11 టీచింగ్ మెడికల్ కాలేజీలు ఉంటే, 6 కాలేజీల్లో మాత్రమే కేటలాగ్స్ ఉన్నాయన్నారు. మిగతా 5 కాలేజీలకు కేటలాగ్స్ మంజూరు చేయాలని కోరానని అన్నారు. కేన్సర్‌కి సంబంధించి మరికొన్ని కేంద్రాలు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. ఔంఊఓ నుంచి నిధులు మంజూరు చేసే ప్రొవిజన్ లేదన్నారు. అయితే రూ. 300 కోట్లు మంజూరు చేయాలని కోరానని అన్నారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పాత జిల్లాల లెక్కన మంజూరు చేశారని తెలిపారు. కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో ఆ ప్రకారం మంజూరు చేయాలి. గ్రామీణ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి సహకారం అందించాలి. ఆరోగ్య మందిర్లలో సిబ్బందికి జీతాలు చెల్లించడం కోసం రూ. 1,000 కోట్లు అందించాలి. అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడింది. రాష్ట్రంలో గత 45 రోజులుగా అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించా. ఉచిత ఇసుక, సామాజిక భద్రత స్కీమ్స్ తదితర పథకాల గురించి చెప్పాను. సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదో ఒకటి సాధించుకుని వెళ్తున్నారు. అమరావతి రింగ్ రోడ్డు ప్రాజెక్టు సామాన్య విషయం కాదు. భారత్ పెట్రో రిఫైనరీ, విశాఖ మెట్రో రైల్ ఇలా చాలా విభజన హామీలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమరావతిని స్మశానం చేయడం కోసం పనిచేసింది. రింగ్ రోడ్ వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయేవి. విశాఖపట్నం మెట్రో విషయంలో డీపీఆర్ రివైజ్ చేసి పంపించమంటే ఇంతవరకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. విశాఖను పాలనా రాజధాని అన్నారు తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించలేదు.

# వేగంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు

➢ మొదటి పేజి తరువాయి

పాలమూరు–, రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్, ఆర్ బి ఎల్ ఐ యస్, జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి, నె÷–టటెంపాడు, భీమా, కల్వకుర్తి ఎల్ ఐ సి పాజెక్టులు. గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్, పాలెం వాగు, మత్తడి వాగు, యస్.ఆర్ యస్.పి ఫేస్2, చనాకా కోరాట, లోయర్ పెన్ గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు, యస్.వై.పి, జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీపాద ఎల్లంపల్లి, జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు రూ. 8వేల కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు. అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బ్జడెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖాకు పంపాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ. 28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డీయే రూ. 18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి, ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు.ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఎకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో సీతారాం ప్రాజెక్ట్ ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

హైదరాబాద్,జూలై17(అక్షరంన్యూస్)

తెలంగాణలో రైతు రుణ మాఫీపై హాట్ హాట్ గా చర్చ జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని గుర్తుచేశారు. రూపాయి రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని, అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు. ఎవరిని వదలం అని రైతులకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా కల్పించారు. ప్రజాభవన్ లో కాంగ్రెస్ కీలక నాయకులు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయాలని సూచించారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25,000 చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం



చేపట్టిన కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేస్తుందని భట్టి చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అయితే అనుకున్నంతగా

ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, సీఎం సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని చెప్పారు. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నేతలకు భట్టి సూచించారు. ఆగస్టు నెల దాటకుండానే రూ. 2లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ హామీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పొగుచేసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే హామీలు అమలు చేస్తున్నాం. కానీ, అనుకున్నంత ప్రచారం క్షేత్రస్థాయిలో జరగట్లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరిస్తూ రైతులు, ప్రజల హృదయాలు గెలవాలి అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీపీ ఎంపీలు పాలాభిషేకం

సూర్యాపేట్ జూలై 17(( (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించటం హర్షనీయమని ఆర్ఎంపి.పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల. లక్ష్మీ నరసయ్య అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేయాలని కోరారు మార్మూల ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు. పీఎంపీలు. ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను ఆదుకోవాలని అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి. పి.ఎం.పి .సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్.గౌరవ అధ్యక్షులు ఎస్.కె రహమతుల్లా. వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ జెర్రీపోతుల లక్ష్మణ్ గౌడ్. మీడియా కోఆర్డినేటర్ గోకంటి రాజబాబు రెడ్డి. సూర్యాపేట జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న. తుంగతుర్తి జోనల్ అధ్యక్షుడు ఎస్కే నాగుల్ మీరా. కోదాడ డివిజన్ నాగరాజు. వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పకోవాలి

➢ మొదటి పేజి తరువాయి

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని, ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## చురుకుగా మహా గణపతి పనులు

➢ మొదటి పేజి తరువాయి

ఉత్సవ కమిటీ సభ్యులేనని దానం నాగేందర్ అన్నారు. కులమతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రోజుల్లో గిన్నిస్ రికార్డ్స్‌లోకి ఎక్కబోతున్నామని.. దీనిని బాధ్యతగా భావించి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మా మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని తెలిపారు. అడ్‌హాక్ పేరుతో ఖైరతాబాద్ గణెళిష్ కొత్త ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. డొనేషన్స్ నుంచి వచ్చే డబ్బును రోజూ డిస్‌ప్లే చేస్తామన్నారు. విద్యా, ఆర్థిక స్థోమత లేని వారికీ సహాయం అందిస్తామన్నారు. మల్టి పర్పస్ కమ్యూనిటి హాల్ కట్టబోతున్నా మని దానం నాగేందర్ వెల్లడించారు. ఇక్కడ ఖైరతాబాద్ వాసులు నామినల్ ఫీ కట్టి హాల్‌ను వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అడహాక్ కమిటీకి తాను అధ్యక్షుడిగానూ.. రాజ్ కుమార్ చైర్మన్ గానూ ఉంటారని తెలిపారు. అడ్ హాక్ ఉత్సవ్ కమిటీలో 100 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. కమిటీ సభ్యులకు ఐడి కార్డు ఉంటుందని వెల్లడించారు. ఉత్సవ కమిటీ సభ్యులంతా సమానమేనన్నారు. ఖైరతాబాద్ గణెళిష్ ఉత్సవ్ కమిటీ , శ్రీ గణెళిష్ ఉత్సవ్ కమిటీ మధ్య విభేదాల నేపథ్యంలో అడ్ హాక్ పేరుతో కొత్త కమిటీ ఏర్పాటు చేశామని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఇక ఖైరతాబాద్ గణెళిషుని వద్ద ప్రతి రోజూ ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. పోలీసులు, మీడియా వలంటీర్స్‌కు భోజనాలను ఏర్పాటు చేస్తామన్నారు. బోనాల ఫెస్టివల్ తర్వాత ధూప దీపాలకు నోచుకోని అన్ని టెంపుల్స్‌కి కమిటీలు ఏర్పాటు చేయబోతున్నామని దానం నాగేందర్ వెల్లడించారు.

## ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు పర్యటన

➢ మొదటి పేజి తరువాయి

జన్‌పథ్ నివాసంలో చంద్రబాబును బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కలిశారు. అనంతరం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని విజయవాడకు బయలుదేరారు. అయితే చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం కలుస్తారంటూ వార్తలు వచ్చాయి. నిర్మలతో భేటీ ఏమీ లేదని అధికారులు వెల్లడించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన కేవలం కొన్ని గంటలు మాత్రమే సాగింది.

## ఆల్మట్టి గేట్లు ఎత్తివేత

➢ మొదటి పేజి తరువాయి

బుధవారం రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, ఆస్తి నష్టం, రోడ్లపై నీరు నిలిచిపోవడం, అనేక ఎకరాల్లో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయి. కేంద్ర జల సంఘం (అచిఅ) దక్షిణాది రాష్ట్రంలోని వివిధ నదుల మట్టాలు ప్రమాదకరమైన స్థాయికి చేరాయని హెచ్చరిక జారీ చేసింది. కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్ , కాసర్‌గోడ్ జిల్లాల్లో ఐఎండి ఆరెంజ్ అలర్ట్‌లు ప్రకటించింది. రాష్ట్రంలోని మిగిలిన ఆరు జిల్లాల్లో కూడా ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

- అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్,జూలై17(( (అక్షరంన్యూస్)

రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి –ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

## పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన..

- పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన..
- కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ..
- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా
- నర్సింగ్ కళాశాల సందర్శన...





ఖమ్మం/తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్) నేలకొండపల్లి / కూసుమంచి/ఖమ్మం రూరల్ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హాఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరడ గ్రామంలో మొహరం పీర్ల పండుగ..



ఖమ్మం/తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్)

త్యాగానికి ప్రతిరూపమైన ఇమామ్ హస్సన్, హుస్సేన్ బలిదాన గుర్తుచేసుకుంటూ నేరేడ గ్రామంలో ఘనంగా పీర్ల పండగ నిర్వహించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం లోని నేరేడ గ్రామం లో మొహరం పండుగ చాలా ఘనంగా నిర్వహించారు. ఇక్కడ దాదాపు వంద సంవత్సరాలు పైగా పండుగ నిర్వహిస్తున్నారు. కులమతాలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరు పాల్గొని పండుగ 10 రోజులపాటు నిష్టగా నిర్వహించారు. ఇక్కడ అన్ని కులాల వారు కలిసి భయభక్తులతో పండుగ జరుపుకుంటారు. ఈ ఊరిలో ముఖ్యంగా మొహర్రం చంద్రోదయం కనబడిన రోజు నుండి ఆషురా రోజు వరకు మద్యము, మత్తు పానీయాలు మరియు మాంసాహారం ముట్టరు. ఈ సాంప్రదాయ గ్రామంలో అన్ని కులాల వారు పాటిస్తారు. బుధవారం పండుగ చివరి రోజు కావడము వలన పీర్ల ను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. ప్రతి ఒక్కరూ ఇమామ్ హస్సన్, హుస్సేన్ ఆశీర్వాదం తీసుకొని బెల్లంతో తయారు చేసిన పానకము నీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు (పటేల్), ఆలస్యం మధు, ప్రసాద్, పెద్ద నరసింహారావు, మాజీ సర్పంచ్ మాజీ జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి సాయి, కిలారు భూషయ్య,ఆలస్యం నాగేశ్వరావు, వంకాయలపాటి పెద్ద వెంకయ్య, ముస్లిం గ్రామ పెద్దలు సౌందు సాహెబ్, షేక్ అఫ్జల్, పెద్ద ముజవర్ మదర్ సాహెబ్, షేక్ మీరా (పంగిడి బుజ్జ), ఎంపీటీసీ కొల్లి యామిని, మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాల్ రావు, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యం, ఆలస్యం రాములు, దూసరి నేతాజీ, షేక్ జాని మీయ (రామాపురం), వడ్డేపుడి ముత్తయ్య, చెవుల ఖాదర్ బాబు ,వడ్డేపుడి క్రిష్ణ, వడ్డేపుడి బాబు, రాగం లింగబాబు, చెవుల ప్రసాద్, చేవుల తిరపయ్య, కోట బుచ్చాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణను సన్మానించిన తల్లాడ కాంగ్రెస్ నాయకులు..





ఖమ్మం/ తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా బుధవారం హైదరాబాదులో పదవీ బాధ్యతలు స్వీకరించిన వైరాకు చెందిన నాయుడు సత్యనారాయణను తల్లాడ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు.

ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు, వేమిశెట్టి నాగేశ్వరరావు(నాగన్న), ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ను వారు పూలమాలలు, శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా పదవులు వరిస్తాయని తెలిపారు. తమకు నాయుడు సత్యనారాయణ స్నేహపూర్వకంగా కలిసి ఉండటంతో శుభాకాంక్షలు తెలియజేసేందుకు వెళ్లినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య విచారకరం...

- ఆత్మహత్య ఘటనపై రిటైర్డ్ హైకోర్టు
- సింగిల్ జడ్జ్ తో విచారణ చేయించాలి..
- నిందితులపై 306 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి..
- అటాచ్మెంట్ కాదు జైలుకు తరలించాలి..
- ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి



ఖమ్మం/ తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్)

ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య సంఘటన విచారకరమని , ఆత్మహత్య చేసుకున్న ఎస్ఐ విషయంలో నిష్పక్షపాత విచారణకు రిటైర్డ్ హైకోర్టు సింగిల్ జడ్జి కు బాధ్యతలు అప్పగించాలని , నిందితులపై సెక్షన్ 306 కింద కేసు నమోదు చేయాలని , అదేవిధంగా నిందితులైన పోలీస్ అధికారులను అటాచ్మెంట్ చేయడం కాదు వారందరిని జైలుకు తరలించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ , ప్రొఫెసర్ ఇను కొండ తిరుమలి డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం నగరంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ తోటి పోలీసు అధికారి పై సిఐ జితేందర్ రెడ్డి, నలుగురు కానిస్టేబుళ్లు కులం పేరుతో దూషించడమే కాకుండా అనేక రకాలుగా వేధించి , ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించిన వీరిని అటాచ్మెంట్ చేయడం కాదు జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని , మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటాచ్మెంట్ పేరుతో చేతులు దులుపుకునే చర్యలు మంచివి కావని హితవు పలికారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కార్యాలయానికి విచ్చేసిన ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి కి ఈ సందర్భంగా సంఘం నాయకులు శాలువా కప్పి , ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , నాయకులు దేవల్ల నాగేశ్వరరావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , భుక్య శ్రీనివాస్ నాయక్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు సత్యనారాయణకు శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, నాయకులు..



ఖమ్మం/ వైరా జూలై 17 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా ఆయన చాంబర్లో పదవీ బాధ్యతలు చేపట్టిన నాయుడు సత్యనారాయణ ఈ పదవి బాధ్యతల మహెూత్సవం కార్యక్రమంలో వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గా ప్రసాద్ మర్యాదపూర్వంగా కలసి పదవీ బాధ్యతలు స్వీకరించిన పుష్పాగుచం ఇచ్చి శాలువాతో కప్పి సత్కరించారు. వారితో పాటు వైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్, వైరా, కొణిజర్ల, ఏన్కూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములు, రాష్ట్ర కిసాన్ ఖేతు మజ్దూర్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, కొప్పు రావూరి శబరి, పమ్మి అశోక్, రాంపూడి రోషయ్య,బొళ్ళ గంగారావు, పల్లపు కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ 2 లో భారీ ప్రమాదం

– ఇద్దరు కార్మికులు మృతి మరో ఇద్దరికి గాయాలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 17 అక్షరం న్యూస్:

ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-2 లో బుధవారం సాయంత్రం జరిగిన గని ప్రమాదంలో ఇద్దరు కార్మికులు అక్కడిక్కడే మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. క్వారైలోని సౌత్ కోల్ ఏరియాలో సైడ్ వాల్ లోపల పైప్ లేకేజీ అరికట్టే పనులు చేపడుతుండగా మట్టి కార్మికులపై ఒక్కసారిగా కూలింది. దాంతో ఫిట్టర్ ఉప్పు వెంకటేశ్వర్లు, జనరల్ మజూర్ విద్యాసాగర్ లు అక్కడికక్కడే మృతిచేందగా సమ్మయ్య, వి ఎస్ ఎన్ రాజులు గాయపడ్డారు. కాగా అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదం జరిగిందని కార్మికులు పేర్కొంటున్నారు.

## పీరిలకు జవాజి నాగరాజు చేయూత...



ఖమ్మం/ వైరా జూలై 17 (అక్షరంన్యూస్)

వైరా మండలం తాటిపూడి గ్రామంలో జరుగుతున్న పిరిలా పండగ సందర్భంగా అ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు నాగరాజు ఆర్థిక చేయూతను అందించారు. సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పిరీల సవిడి అభివృద్ధికి అన్ని విధాల స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామ్ దాస్ నాయక్ ఆధ్వర్యంలో చేయుతన్నందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తల్లాడలో మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎస్సై కొండలరావు..

ఎస్సైకు సన్మానం చేసిన ముస్లిం కమిటీ సభ్యులు..





ఖమ్మం/ తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్)

మొహర్రం పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి తల్లాడలో జరిగే వేడుకలకు తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం ఈ వేడుకలకు స్థానిక ఎస్సైలు హాజరు కావడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో ఎస్సై కొండలరావు వారితో కలిసి అసైదుల్లా నినాదాలతో నృత్యాలు చేశారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు హెూమగుండం చుట్టూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సాంప్రదాయం ప్రకారం డాన్సులు చేశారు.

ఈ సందర్భంగా ఎస్సైను ముస్లిం సోదరులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈనెల 18వ తేదీన వేడుకలు ముగింపు కార్యక్రమం భారీగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్, కమిటీ సభ్యులు షేక్ మహారాజ్, బడే మియా, నన్నేసా, బారేల్లి, బాబు, నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో భారత్ పెట్రోలియం సౌజన్యంతో పెట్రోల్ డీజిల్ బంకు ప్రారంభం

**ప్రారంభించిన నాక్కబ్ కొండూరి రవీందర్ రావు**





రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జులై17(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో భారత్ పెట్రోల్ ఏరియా మేనేజర్ శ్రవణ్ జీత్ కలిసి బంకును ప్రారంభించారుఈ సందర్భంగా కే డి సి సి చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ గంభీరావుపేట ప్రాంత ప్రజలు రైతులు డీజిల్ పెట్రోల్ కు పక్క మండలాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉండేదని వాటిని దృష్టిలో పెట్టుకుని కరీంనగర్ జిల్లాలోని మొట్టమొదటిగా ప్రాథమిక సహకార సంఘం ద్వారా2010లో డీజిల్ పెట్రోల్ బంక్ ప్రారంభించుకున్నామని అన్నారు ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో 42 బంకులు ఉన్నాయని వాటిని భారత్ పెట్రోలియం సౌజన్యంతో అన్ని బంకుల తీరుగా విసులుబాటు వేసులుబాటు కల్పించిందని గతంలో సహకార బంకులకు సబ్సిడీ ఎత్తివేయడంతో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని సహకార సంఘం బంకులలోఇబ్బందులు తొలగిపోయాయని అన్నారు.ఒకప్పుడు నేను బాధ్యతలు తీసుకున్నప్పుడు నిర్వీర్యం అవుతున్న సంఘం నష్టాల్లో ఉన్న సంఘాన్ని 35 కోట్ల వ్యాపారంకు చేరుకుందని రైతుల సహకారంతో కేంద్ర సహకార బ్యాంకు సహకారంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.అంతేగాక సహకార సంఘం బ్యాంకులు జాతీయస్థాయి బ్యాంకులకు దీటుగా పోటీపడే విధంగా ముందుకు తీసుకు వెళ్తున్నామని తెలిపారు ప్రజలంతా సహకార సంఘం మాది ఇదే మాకు అన్ని రకాల ఉపయోగపడుతుందని గర్వంగా చెప్పుకునే స్థాయికి మన సంఘాలు ఎదిగినయని అన్నారు.ఈ సంఘం మనదని భావనతో పని చేసినప్పుడు సంఘానికి పై స్థాయికి తీసుకు వెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ రామంజి గౌడ్.మాజీ సర్పంచులు కటకం శ్రీధర్ పంతులు.మల్లుగారి నర్సా గౌడ్.మోతే రాజిరెడ్డి.బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటస్వామి గౌడ్ కొమిరిశెట్టి లక్ష్మణ్.మాజీ ఏఎంసీ చైర్మన్ లు కొత్తింటి హనుమంత రెడ్డి లింగన్నగారి దయాకర్ రావు.డైరెక్టర్ లు రాజ్వీర్.రాజేశ్వరరావు.బిఆర్ఎస్ నాయకులు సంఘ సభ్యులు ఏగదండి స్వామి.వేణు సహకార సంఘం సీఈవో రాజిరెడ్డి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## వర్షానికి ఇందిరమ్మ కాలనీ రోడ్లన్నీ బురదమయం



జ్యోతి నగర్ జులై 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఎన్టిపిసి సమీపంలోని పీకే రామయ్య కాలనీ ఇందిరమ్మ కాల నీ రోడ్లన్నీ మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో బురద మయ య్యాయి. రోడ్లన్నీ గుంతలు పడి నీళ్ల నిలి చిపయాయి. వాహనదారులకు పాదచారులకు ఇబ్బందికరంగా మారింది.మా రెండోవ డివిజన్ ఇందిరమ్మ కాలనిచిన్న వర్షం వచ్చిన మెయిన్ రోర్డు బురద తో చాలా ఇబ్బంది పడుతున్నారు మా డివిజన్ ప్రజలు..కనీసం పాల వాళ్ళు కూడామా కాలనికి రావడం లేదు. మెడల్ స్కూలుకు వెళ్లే దారి కూడా చాలా ఇబ్బంది అవుతుంది పిల్లలకు మరియు బస్ ,ఆటో లు పోవాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారుఆ రోడ్డు కు కూడా మట్టి పోయాలని అనుకుంటున్నా అని రెండో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మడిపల్లి మల్లేష్ తెలిపారు.నేను పారస్ట్ అధికారి తో మాట్లాడుకుని మా వార్డు ప్రజలకు.మరియు మోడల్ స్కూల్ రోర్డు కు మట్టి పోసి ప్రజలకు రోడ్డు సౌకర్యం చెయ్యాలి అని అనుకుంటున్నా దయచేసి మీరు కూడా సహకరించండిఒక్క ట్రిప్ కూడా మిస్సింగ్ కాదు మీకు మాట ఇస్తున్న అన్నఒక వేళ ఒక్క ట్రిప్ మిస్ అయినా నేనే భాద్యున్నిఅలాంటి చిల్లర పనులు చెయ్యను మీకు కూడా తెలుసు దయచేసినాకు సహకరించగలరు అని రెండవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మడిపల్లి మల్లేష్ తెలిపారు.

## మత ప్రచారాన్ని అడ్డుకున్న బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్





ఓదెల /పెద్దపల్లి జూలై 17 (అక్షరం న్యూస్) బుధవారం జమ్మికుంటకు చెందిన కొంతమంది క్రైస్తవులు కొన్ని వాహనాల ద్వారా గుంపుల నుండి పొత్కపల్లి వరకు క్రైస్తవ మత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు ఏసుప్రభు దుస్తులు ధరించి ప్రతి ఇంటింటికి వెళ్లి మతం మార్పిడి జరిగితే ఒక్కొక్క వ్యక్తికి 50,000 ఇస్తామని చెప్తున్నారని పుకార్లు రావడంతో దాన్ని గమనించిన బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దలి సభ్యులు ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ క్రైస్తవ మత ప్రచారం నిర్వహిస్తున్న క్రైస్తవులను అడ్డుకున్నారు ఈ సందర్భంగా కొంత వాగివాదం చోటుచేసుకుంది కొంతమంది క్రైస్తవులు మాకు ప్రచారం చేసుకోవడం కోసం అనుమతులు ఉన్నాయంటూ ఎదురు తిరగడంతో బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ సభ్యుల కు తీవ్రవాగిపాదం జరిగింది వెంటనే విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకున్న మత ప్రచారం నిర్వహిస్తున్న క్రైస్తవులను అనుమతి ఎవరిచ్చారని అడిగారు వెంటనే వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు ఎస్సై రావడం గమనించిన కొంతమంది క్రైస్తవులు తమ వాహనాల ద్వారా తప్పించుకొని వెళ్లిపోయారని ఆర్ఎస్ఎస్ బిజెపి బజరంగ్ దళ్ సభ్యులు నిరసనకు దిగారు పోలీస్ స్టేషన్లో ఉన్న క్రైస్తవులపై చట్టపరమైన కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ సభ్యులు పట్టు పట్టారు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై పై అధికారులకు సమాచారం ఇవ్వడంతో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ యాదవ్ పెద్దపల్లి సిఐ కృష్ణ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి మరియు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ సుల్తానాబాద్ ఎస్ఐ శ్రీనివాస్ తో కలిసి హుటా హుటిన. పోత్కపల్లి పోలీస్ స్టేషన్కు చేరుకొని జరిగిన సంఘటనపై క్రైస్తవులను అడిగి తెలుసుకున్నారు మేము ఎలాంటి మత మార్పిడి కి డబ్బులు ఇస్తామని చెప్పలేదని కేవలం రోడ్ షో మాత్రమే చేస్తున్నామని దానికి కొంతమంది తప్పుగా చిత్రకరించాలని వివరించారు.. ఈ సందర్భంగా ఇరు వర్గాలతో మాట్లాడి నచ్చజెప్పి పంపించామని ఏసిపి అన్నారు ఈ సందర్భంగా ఏసీపీ జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ సభ్యులంతా సమన్వయంతో ఉండాలని మత విద్వేషాలు రెచ్చగొట్టకూడదని అంతా సోదరి భావంతో సమన్వయంగా కలిసి పోవాలని అన్నారు దీంతో బజరంగ్దళ్ సభ్యులు కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రజలంతా ఒకటేనని సమన్వయంతో కలిసిమెలిసి ఉండాలని రాజ్యాంగం కల్పించిన అక్కని ఒకవేళ మతమార్పిడికి ప్రోత్సహిస్తే తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ యాదవ్ పెద్దపల్లి సిఐ కృష్ణ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పొత్కపల్లి ఎస్సై జి అశోక్ రెడ్డి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ సుల్తానాబాద్ ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలుగువారి తొలి పండుగ తొలిఏకాదశి



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి

జ్యోతి నగర్ జూలై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఏడాది పొడవునా ప్రజల జీవితాల్లో ఆనందాలను నింపే పలుపండుగలకు ఆది పండుగ లితొలిఏకాదశిలి ఈ పండుగ అందరికీ శుభాలను ఆయురారోగ్యాలను అందించాలని ప్రార్థిస్తూ ఎన్టీపీసీ టౌన్ షిప్ వైకుంతపురంలోని హరిహర దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ చే అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి దంపతులు ప్రత్యేక పూజలు చేసి పండితులచే ఆశీర్వచనాలు పొందారు. తెలుగు వారి తొలిపండుగ లితొలి ఏకాదశిలి అని తెలుగు సంవత్సరంలో ప్రతీ పక్షం రోజుల్లో ఓ ఏకాదశి వస్తుంది అని ఆషాఢ మాసంలో వచ్చే శుక్ల ఏకాదశి నుంచి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలల పాటు పాల కడలిపై సాగించే యోగ నిద్రకు ఉపక్రమించే పవిత్రమైన రోజు తొలి ఏకాదశి అని ఈపండుగ అందరిలో తేజస్సును నింపి, భక్తి భావాన్ని పంచి, శుభప్రదమైన జీవితాలను ప్రసాదించాలని మనసారా ప్రార్దించారు. హిందూ బంధువులు శ్రేయోభిలాశులకు

అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు అలాగే వెంకటేశ్వర ఆలయం లో స్వామి వారికి పూజారి వానమామలై రామాచారి , పండితులు తిరువరంగం భరద్వాజ్ శ్రీఅభిషేకం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చారు ఇక్కడ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

## రైతు సంబరాలను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవి గౌడ్**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) జూలై 17:

మండల కేంద్రంలో నేడు( గురు వారం) నిర్వహించే రైతు సంబరాలను విజయవంతం చేయాలని రఘునాధపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తెలిపారు బుధవారం ఆయన మాట్లా డుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జరిగే రైతు సంబరాలకు ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనాపూర్ ఇన్చార్జి సింగపురం ఇందిరాలు హాజరు కానున్నట్లు తెలిపారు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం బైక్ ర్యాలీతో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ అగ్ర నేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు, అనంతరం మండల కార్యాలయం వద్ద గల రైతు వేదిక లో సంబరాలు నిర్వహించబడున ని రవి గౌడ్ తెలిపారు కార్యక్రమానికి రైతు రుణమాఫీ అయిన లబ్ధిదారులను తప్పక హాజరు కాగలరని ఆయన కోరారు, అదేవిధం గా మండలంలోని ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోళ్ల రవి గౌడ్ కోరారు

## శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి దేవస్థానం సభ్యుల నూతన కమిటీ



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి జూలై 17 అక్షరం ప్రతినిధి హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన కూన సత్యం గౌడ్ (ఛైర్మన్) గుంజరి సత్యనారాయణ ముదిరాజ్ ఎం.కృష్ణా రెడ్డి, కె.గోపాల కృష్ణ, మాలెంపాటి సురేష్, ఎన్.శ్రీనివాస రెడ్డి, సదా మహేష్, జి.లహరి, బొడ్డ వెంకట మహాలక్ష్మి, సభ్యులుగా నూతన కమిటీ నియామకపత్రం అందించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో నాయకులు కావూరి ప్రసాద్, కొడాలి రవి, రాజీ రెడ్డి, వెంకటేష్, దగ్గిపాటి, వాసు, రామకోటేశ్వర రావు, శ్రీనివాస్ రావు, రాజేందర్ ప్రసాద్, వెంకట్ రావు, కొఠారి వెంకట్, ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు.

## కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన..





ఖమ్మం/ తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్ : పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం...





- ఫారెస్ట్ లో పర్యటించిన ఎమ్మెల్యే కోరం...
- వాగులను సైతం లెక్కచేయకుండా ట్రాక్టర్ పై వెళ్లి అడవి బిడ్డల్ని పలకరింపు...
- పోడు రైతులను భయబ్రాంతులకు గురి చేస్తే సహించేది లేదు...
- అటవీ హక్కు పట్టాలున్న పోడు భూముల జోలికి ఎవరు పోవద్దు...
- అమాయకులైన ఆదివాసి గిరిజన రైతులపై అత్యుత్సాహం చూపుతే చర్యలు తప్పవు...
- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య...

మహబూబాబాద్ /గార్ల /జులై 17/అక్షరం న్యూస్...

ఎన్నో యేండ్లుగా వ్యవసాయం చేసుకుంటున్న పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఫారెస్ట్ అధికారులను హెచ్చరించారు. గత వారం రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు పోడు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా అటవీ అధికారి దృష్టికి తీసుకెళ్లారు.ఇదిలా ఉండగా ఏజెన్సీ గ్రామంలో పోడు సమస్యలు మరల పునరావృతం అవుతుండడంతో ఏజెన్సీ ఉమ్మడి పంచాయతీలైన వెంకటాపురం, కంబాలపల్లి,కొత్తగూడెం, పందిపంపుల అడవిలో వాగులను సైతం లెక్కచేయకుండా ట్రాక్టర్ పై వెళ్లి ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య పర్యటించారు. ఈ సందర్భంగా పట్టా భూమి రైతులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ, మేము ఎన్నో సంవత్సరాలుగా పోడు భూములను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామని, గత సంవత్సరం మా సాగు భూములకు కెసిఆర్ ప్రభుత్వం అటవీ పట్టాలు మంజూరు చేసిందని, పట్టాలు ఉన్నప్పటికీ పలు రకాల కారణాలతో భూములను స్వాధీనం చేసు కుంటున్నారని ఎమ్మెల్యేకు తెలియజేశారు. అడవి బిడ్డలు పడే బాధలు చూసి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే స్థానిక ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ, అటవీ హక్కు పత్రాలున్న భూముల జోలికి ఎవరు పోవద్దని,అమాయకులై న ఆదివాసి గిరిజన రైతు బిడ్డలపై అత్యుత్సాహం చూపుతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అతి త్వరలో పోడు రైతుల సమస్యలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, ఎంపీటీసీ సనప సోమేష్, జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్,తేల్లం బిక్షం, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఎస్ఐ ఉపేందర్, మాజీ సర్పంచులు,పోడు రైతులు పాల్గొన్నారు.

## టీ జి ఎస్ ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు బహుమతుల వర్షం...!





ఆర్టీసీ బస్సు లో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల ముగ్గురిని లక్కీ డ్రా లో ఎంపిక చేయడం జరిగింది.

విశాల షాపింగ్ వారు బస్సులో ప్రయాణించిన మహిళలకు బహుమతులను అందజేశారు.

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జులై - 17 (అక్షరం న్యూస్):

టీజీఎస్ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశానుసారంగా వేములవాడ - హైదరాబాద్ వెళ్లే డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళ ప్రయాణికులకు గిఫ్ట్ స్కీం ప్రవేశపెట్టడం జరిగింది. ప్రతి 15 రోజులకు ఒకసారి డ్రా తీసి విజేతలను ఎంపిక చేయడం జరుగుతుంది బుధవారం రోజున వేములవాడ బస్టాండ్ యందు ఈనెల 1 నుంచి జూలై 15 వరకు మధ్యలో ప్రయాణించిన మహిళా ప్రయాణికుల నుంచి ముగ్గురిని లక్కీ డ్రా లో ఎంపిక చేయడం జరిగింది.మొదటి బహుమతి పీ.అఖిల,రెండవ బహుమతి అనంతుల లలిత,మూడో బహుమతి ఎస్. సంధ్య, బోయిన్పల్లివీరికి విశాల షాపింగ్ మాల్ వేములవాడ వారి సౌజన్యంతో ఆకర్షనీయమైన బహుమతులు అందజేయడం జరిగినదిఈ కార్యక్రమంలో స్థానిక డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ , ట్రాఫిక్ ఇంచార్జ్ సత్యనారాయణ, పి ఆర్ ఓ శ్రీనివాస్, వేములవాడ టీం సిబ్బంది మరియు ప్రయాణికులు పాల్గొనడం జరిగింది.

## డి.ఎస్సి పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ .ఎస్ అమలు:



**- పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదు..**

**- నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు...**

**-డిఎస్పీ రెహమాన్...**

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై17/అక్షరం న్యూస్ :

జిల్లా పరిధిలో జులై 18 నుంచి ఆగష్టు 5 వరకు జరిగే డి.ఎస్సి పరీక్షల నేపథ్యంలో అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్ .ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని డిఎస్పీ రెహమాన్ తెలిపారు.

జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్లలో, ఉదయం 09:00గంటల నుండి 12:00గంటలు, మధ్యాహ్నం 2:00గంటల నుండి 05:00గంటల వరకు జరగనున్న డిఎస్సి పరీక్ష సందర్బంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00గంటల వరకు సెక్షన్ 163 అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు,ధర్నాలు,ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డిఎస్పీ తెలియజేసారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘా ను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మహాదేవ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూలై 17: తొలి ఏకాదశి సందర్భంంగా మండలంలోని పలు గ్రామాలలో గల ఆలయాల్లో భక్తులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయంలో పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్, కోళ్ల రవి, చింతకింది కృష్ణమూర్తి, కరుణాకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి రోజున రాజన్న ఆలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం...!





స్వామివారి సేవలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 17 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా జరిపారు. స్వామివారి కల్యాణ మండపంలో 24 గంటల పాటు అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి సంధర్బంగా ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని తరించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఆలయ అధికారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 31లోగా రిటర్న్స్ ఫైల్ చేయాల్సిందే

హైదరాబాద్,జూలై17(అక్షరం న్యూస్): ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్న్స్ వేయాల్సిన తేదీ జులై 31. సకాలంలో ÷ల్గ÷లింగ్ చేయకపోతే జరిమానాలు పడతాయి. ఎంత ఆలస్యం ఫైల్ చేశారనే దానిపై ఆధారపడి ఆ జరిమానా ఉంటుంది. ఒకవేళ మీరు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన వారు కానట్లయితే?మీకు టిడిఎస్ వంటి పన్ను రీఫండ్ జరగాలంటే ఐటిఆర్ ను సకాలంలో ÷ల్ చేయండి. సకాలంలో ÷ల్ చేయలేని వారు ఆలస్య రుసుముతో పన్ను రిటర్నును దాఖలు చేయవచ్చు. ఆలస్యంగా ఫైల్ చేసే వారికి చివరి తేదీ 31 డిసెంబర్ 2024. డిఫాల్ట్ అయ్యే వారకి రూ. 5000 పెనాల్టీ పడుతుంది. అయితే ఆదాయం రూ. 5000కు మించకపోతే రూ. 1000 గా ఉంటుంది. ఆలస్యం అయ్యే కొద్దీ పెనాల్టీ వడ్డీ పెరుగుతుంది కనుక సకాలంలో ÷ల్ చేయడం మంచిది.

## రఘునాథపల్లి మండల కేంద్రంలో ఘనంగా మొహర్రం వేడుకలు



జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 17: హిందూ, ముస్లింలు సోదర భావంతో కలిసిమెలిసి అత్యంత వైభవంగా మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే మొహర్రం వేడుకలు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో బుధవారం ఘనంగా ముగిశాయి. మండల కేంద్రంలో మొహర్రం పండుగను పురస్కరించుకొని కులమతాలకతీతంగా పలువురు పీరీలను ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య వాడవాడల ఘనం నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. భక్తులు పీరీలకు దట్టీలు కట్టి ఊదు..బెల్లం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీరీలను నిమజ్జనం చేయడంతో పీరీల పండుగ ఉత్సవాలు ముగిశాయి కార్యక్రమంలో పీరీల ఉత్సవ కమిటీ ముజావర్ మహ్మద్ బాషుమియా, ఎస్ కె.బషీరుద్దీన్, మహ్మద్ రఫీ. జహంగీర్, దస్తగిరి, బాల్నే లక్ష్మయ్య, దుబ్బాక వెంకటయ్య, మల్కపురం కిష్టయ్య, సత్యనారయణ, అన్వేష్, రమేష్, సైదులు, కోళ్ల హరీష్, నర్సిహులు, ప్రశాంత్, రాజు, రామగుండం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో నడుద్దాం

### ఏకలవ్య జయంతిలో శ్రీనివాసగౌడ్

మహబూబ్నగర్,జూలై17(అక్షరం న్యూస్

మహనీయుల బాటలో నడుద్దామని మాజీ మంత్రి శ్రీనివాస్గౌడ్ పిలుపునిచ్చారు. పండుగ సాయన్న, ఏకలవ్య జయంతి వేడుకల్లో భాగంగా మహబూ బ్నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న విగ్రహాలకు బుధవారం ఎమ్మెల్సీ నవీన్ కుమార్రెడ్డితో కలిసి శ్రీనివాస్గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే హన్వాడ మండలకేంద్రంలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఎమ్మెల్సీ నవీన్కుమార్రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్ర భవిష్యత్ తరాలకు తెలియజేయాలనే ఆలో చనతో కేసీఆర్ హయాంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని గ్రీన్బెల్ట్లో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశామన్నారు. వారు సమాజం కోసం చేసిన సేవలను నేటి యువత అందిపుచ్చుకోవాలన్నారు. గొప్ప వారిని ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, పండుగ సాయన్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి రోజున బ్రాహ్మణ మహిళలు ఆటా పాటల సందడి...!





రాజన్న సిరిసిల్ల వేములవాడ, జులై - 17 (అక్షరం న్యూస్):

పూర్వకాలం నుండి తొలి ఏకాదశి రోజున వేములవాడ పట్టణ బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలు పిల్లలు స్థానిక భీమేశ్వర ఆలయానికి వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఈసంవత్సరం కూడా తొలి ఏకాదశి రోజున వేములవాడ పట్టణ బ్రహ్మణ మహిళలు స్థానిక భీమేశ్వర ఆలయంలో భక్తితో పారాయణం, పిల్లలు, పెద్దలు ఆటా పాటలు నిర్వహించుకోవడం జరిగిందని ఆటా పాటల్లో గెలుపొందిన వారికి చిరు బహుమతులు కూడా అందజేసుకోవడం జరిగిందని మహిళలు తెలియజేశారు.ఆషాఢ మాసంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. దీనినే శయనఏకాదశి అని కూడా అంటారు. తొలి ఏకాదశి రోజు నుండి శ్రీ మహవిష్ణువు క్షీరాబ్ది యందు శయనిస్తాడు. కాబట్టి దీనిని శయన ఏకాదశి అని అంటారు. నిజానికి ఒక రకంగా పరిశీలిస్తే, ఇది ప్రకృతిలో జరిగే మార్పులకు పంచ భూతాలు, సూర్యచంద్రులు గ్రహాలు పరస్పర సంబంధాన్నీ, వాటి గమనాన్ని బట్టి సంకేతంగా చెప్పుకోవచ్చు. ఐతే మనకు ప్రత్యక్ష దైవమైన సూర్యుడు దక్షణం వైపుకు మరలినట్లు, తొలి ఏకాదశి రోజునుంచి దక్షణాయన ప్రారంభాన్ని సూచిస్తుందని,

చాతుర్మాస్య వ్రతం కూడా ప్రారంభ మౌతుందని. గోపద్మ వ్రతమును ఆచరిస్తారని, ఈవ్రతాన్ని మొదలుకొని, కార్తీక మాస శుక్ల పక్ష ద్వాదశి వరకు అంటే క్షీరాబ్ది ద్వాదశి వరకు ఆచరించ వలెనని మన పురాణాలు చెబుతున్నాయని. మన పంచాంగం ప్రకారం నెలకు రెండు చొప్పున ఇరవై నాలుగు (24) ఏకాదశులు వస్తాయి కాబట్టి చాంద్ర మానం ప్రకారం మూడు సంవత్సరాల కొకసారి అధికమాసం వస్తుందని అలాంటప్పుడు ఇరవై ఆరు ఏకాదశులు వస్తాయని అన్నిటిలోకి ముఖ్యంగా తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి ఎక్కువగా జరుపుకుంటామని, అలాగే ఈ తొలిఏకాదశికి సుదూర ప్రాంతాల్లో ఉంటున్న మహిళలు కూడా వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు భీమేశ్వర ఆలయంలో భక్తితో పాల్గొన్నారని వేములవాడ పట్టణ బ్రాహ్మణ మహిళలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100 పైగా పట్టణ బ్రాహ్మణ మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులులి



రూ 24,670 నగదు, 04 మొబైల్స్ స్వాధీనంలి

పెద్దపల్లి ప్రతినిధి జూలై 17 అక్షరం న్యూస్‌బీ

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ఇంద్రనగర్ లోని ఒక ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ లు రవి ప్రసాద్, రాజేష్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఏలీయా, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 04 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని, పట్టుబడిన వారి వద్ద నుండి రూ.24,670 నగదు, 04 మొబైల్స్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగిందని తెలిపారు.

## కేదార్‌నాథ్ ఆలయాన్ని పోలిన ఆలయంఎల్లంపేటలో భూమిపూజ చేసిన ఈటెల

హైదరాబాద్,జూలై17( ఉత్తరాదిన ఎంతో విశిష్టత కలిగిన దేవాలయాన్ని తెలంగాణలో అందులోనూ హైదరాబాద్ లో నిర్మించబోతున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కేదార్ నాథ్ ఆలయాన్ని పోలి ఉండేలా ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో బుధవారం ఆలయ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య, కమల్ నారాయణదాసు మహారాజ్ లు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మేడ్చల్ ఏసీబీ బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి కృషి



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

యరగాని నాగన్న గౌడ్

రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్నటువంటి ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో కృషి చేస్తానని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు.ఈరోజుహుజుర్నగర్ లో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వం ఆశా వర్కర్ల శ్రమను గుర్తించకుండా ఆశాల శ్రమను దోచుకున్నారని ఫిక్స్ జీతం ఇస్తామని టార్గెట్ల పేరుతో వేతనాల్లో కోతలు విధించారని,జాబ్ చార్ట్ ఇవ్వకుండా శ్రమ దోపిడి చేసారని,9750 రూ ఇస్తున్నాం అని గొప్పలు చెప్పిన ఆనాటి ప్రభుత్వం ఆశా పనీ భారాన్ని గుర్తించ లేక పోయింది రాష్ట్ర వ్యాప్తంగా 28160 మంది ఆశా ల కుటుంబాలు చాలిచాలని వేతనం తో బతుకును కొనగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆశాకార్యకర్తల న్యాయమైన డిమాడ్లను సమీక్షించి వెంటనే ఫిక్స్ వేతనం అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఇందిరాల రామకృష్ణ, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సీత,సుశీల, జానకి లక్ష్మి, వినోద,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## 77 కేజీల గంజాయి పట్టివేత..



ఆంధ్రాఒరిస్సా బార్డర్ల మీదుగా హైదరాబాద్ గంజాయి రవాణా

గంజాయిని తరలిస్తున్న కారును పాల్వంచ వద్ద పట్టుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు

గంజాయిని తరలిస్తున్న కారు, ఇద్దరు వ్యక్తుల అరెస్టు

పట్టుకున్న గంజాయి విలువ రూ.19.25 లక్షలు

హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా తోపాటు ఇతర ప్రాంతాలకు గంజాయిని అక్రమంగా రవాణ చేయాలంటే వయా ఖమ్మం జిల్లా మీదుగా రావాల్సిందే. గంజాయి ఎక్కువగా ఒరిస్సాతోపాటు ఏపీ ఎజెన్సీ ప్రాంతాల నుంచి అక్రమంగా రవాణ అవుతుంది. అక్రమ రవాణకు కేంద్రంగా మారిన ఖమ్మంజిల్లాలోని గంజాయి రవాణ ప్రాంతాలపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా పెంచింది. ఖమ్మం జిల్లాలో బస్సులు, కార్లలోను, రైళ్లలో (కోణార్క్ ఎక్స్‌ప్రెస్)లో గంజాయి అక్రమంగా రవాణ అవుతుంది. ఈ మధ్య కాలంలో ఖమ్మం జిల్లాలో అనేక ఘటనల్లో గంజాయిని పట్టుకున్నారు. బుధవారం కూడ 77 కేజీల గంజాయిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు.

ఆంధ్రా ఒరిస్సా బార్డర్ల మీదుగా వయా ఖమ్మం మీదుగా హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఒక కారులో గంజాయిని తరులిస్తున్నారనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్

## ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం






హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం బుధవారం ఈసిఐఎల్ చౌరస్తాలో ఇన్‌స్పెక్టర్ సైదయ్య, ఇన్‌స్పెక్టర్ రమలక్ష్మణ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ పోలీసులు ఆటో డ్రైవర్ యూనియన్లతో చర్చించి, "ఫ్రీ లెఫ్ట్" లేన్‌లను అడ్డగించకుండా ఉంచడం మరియు అనధికారిక వాహనాలు పార్క్ చేయకుండా చూడాలని స్పష్టం చేశారు.అదేవిధంగా కుషాయిగూడ బస్టాప్ వద్ద పూలు, పండ్ల వ్యాపారులను సంప్రదించి, వారి బండ్లను బస్ స్టాప్‌లో పార్క్ చేయకూడదని సూచించారు.ఈ చర్యలు రోడ్డు ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు వాహనాల సాఫీగా ప్రవాహాన్ని ఉంచడంలో సహాయపడతాయని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ భాస్కర్, ఏఎస్ఐ నర్సిములు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాల బ్రాంచ్ కెనాల్ నాణ్యతాపరీక్షలు నిర్వహించాలి




హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

మెగా కంపెనీ మరియు వారి అనుబంధ కంపెనీల సబ్ కాంట్రాక్టర్లు చేస్తున్న హుజూర్నగర్ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులకు సంబంధించి నీటిపారుదల శాఖా అధికారులు మరియు క్వాలిటీ కంట్రోల్ అధికారులు నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మరియు ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సోమగాని నరేందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో హుజూర్ నగర్ లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దనోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని చేతిలో ప్లకార్డులు పట్టుకొని బుధవారం నాడు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద మూడు పిల్లర్లు కృంగుటకు కారణమైన మెగా కంపెనీకి మరియు వారి అనుబంధ కంపెనీల సబ్ కాంట్రాక్టర్లకు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులను, కాల్వకట్ట పనులను కేటాయించడం సరికాదన్నారు. అంతేకాకుండా ఆవు చేనులో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా మెగా కంపెనీ వారి సబ్ కాంట్రాక్టర్లు చేస్తున్న ఈ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించక పోతే ప్రజాధనం, ప్రభుత్వ ధనం దుర్వినియోగమయ్యే అవకాశం ఉందనీ మరియు ఆయకట్టు రైతులు తమ పొలాలకు సాగునీరు అందక ఇబ్బంది పడే దుస్థితి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లింగం కృష్ణ, రేఖ సైదులు, సోమ గాని నాగేశ్వరరావు మరియు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రైతు సోదరులందరూ ఉత్సవాల్లో పాల్గొనండి.

**వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తుమ్మల పిలుపు**



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు రుణమాఫీకి ప్రభుత్వం రంగం సిద్ధం చేసుకుందని దీంట్లో భాగంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకల్లా సుమారు 7వేల కోట్లను రైతు ఖాతాలో జమ చేయనుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు ఆగస్టు 15 లోపు రుణమాఫీ ప్రక్రియలో పూర్తి చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రైతు రుణమాఫీ చేస్తుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు రైతు రుణమాఫీపై ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు అర్ధరహితంగా మాట్లాడుతున్నారని మంత్రి తుమ్మల ఆరోపించారు రైతు కళ్ళల్లో ఆనందం నింపే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థికంగా ప్రభుత్వానికి భారమైన రైతులకు మేలు చేసే విధంగా నిర్ణయం తీసుకున్నారని మంత్రి తుమ్మల తెలిపారు తెలంగాణలోని రైతు సోదరులందరూ ప్రభుత్వం చేపట్టే ఈ రుణమాఫీ ప్రక్రియకు సంఘీభావం తెలపాలని రైతులందరూ ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రి శ్రీ తుమ్మల పిలుపునిచ్చారు

## పాలేరు నియోజవర్గంలో దయాకర్ రెడ్డి పర్యటన

- పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన
- కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ
- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన





హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి , ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం లో ఉన్న చెక్ డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లి లో కూడా నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేట లో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల ను సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెంద్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యునిపై ఇంత ప్రేమ నా...

# ప్రజల గుండెల్లో.. దేవుడైన, డాక్టర్ సాబ్...!!

- వైద్య వృత్తిలో అలుపెరుగని,...... నిస్వార్థ వైద్యుడు మాకు అవసరం..!
- దైవంతో సమానం మా డాక్టర్ సాబ్ .
- సూపర్డెంట్ ఆఫీసర్గా, వైద్యుడిగా ఎన్నో అవార్డులు అందుకున్న.. కర్ణుడు..
- నిరుపేద రోగుల దేవుడు వెళ్లొద్దని.. ఎమ్మెల్యే, ఎంపీకి మరో పెట్టుకున్న అభిమానులు..
- హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో చేయవలసిన ఆపరేషన్ చేసి ఎన్నో ప్రజల ప్రాణాలు కాపాడిన మహానుభావుడు...
- మా సార్ బదిలీని ఆపండి..!! వైద్య బృందం మరియు.. వివిధ పార్టీల నాయకులు










హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

నిరుపేద,ధనికుడు అని తేడా లేకుండా అందరికీ సమానంగా రక్షిస్తూ, ప్రాణాంతకం అయిన వాడిని కూడా సైతం ఆపరేషన్ చేస్తూ నయం చేస్తూ ఎంతోమందికి సుపరిచితుడుగా మిగిలిన దుబ్బాక డాక్టర్ హేమ్రాజ్ సింగ్. ను బదిలీని ఆపాలని. దుబ్బాక శాసనసభ్యులుకొత్త ప్రభాకర్ రెడ్డి . మరియు. పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు ప్రాధేయ పడుతున్నాం,

విషయం దుబ్బాక వంద పడుకల ఆసుపత్రి సూపరుడెంట్ హెమ్రాజుసింగ్ డాక్టర్ని దుబ్బాక వంద పడుకల హాస్పిటల్ నుంచి బదిలీ చేయద్దు అని, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు. ఏందుకు అంటే ఉమ్మడి జిల్లా మెదక్ ప్రజలు కామారెడ్డి జిల్లా ప్రజలు సిరిసిల్ల ప్రజలు దుబ్బాక ప్రజలు కోరుకుంటూరు. ఏందుకు అంటే ప్రజలు దుబ్బాక సూపరుడేండ్ హేమరాజు సింగ్ ని దుబ్బాక నుంచి బదిలీ చేయద్దని వేడుకొంటాన్నాము

నోట్ రిక్వెస్ట్ ఒక వేల డాక్టర్ని బదిలీ చేస్తే ప్రజల నుంచి నేరుగా శాసనసభ్యులు,, పార్లమెంట్ సభ్యులు కలెక్టర్ గార్లకు దగ్గరికి చాలామంది వస్తారు.

సార్ నుంచి బదిలీ చేస్తే దుబ్బాక వందపడుకలు ఆసుపత్రి ఏందుకు పనికిరాదు కాబట్టి సార్ బదిలీ నిలిపివేయాలని గౌరవ %మీూా. వూ%. కలెక్టర్ గార్లు స్పందించి దుబ్బాక వందపడుకల ఆసుపత్రి కాపాడాలని రిక్వెస్ట్ చేస్తున్నాం అయన సేవలు పరిగినలోకి తీసుకోని బదిలీ ఆపాలని రెండు జిల్లాల ప్రజల కోరుకుంటూన్నారు. తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరోచేర్మెన్ ర్యాకం శ్రీరాములు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తీగల స్వామి %ు=ూ% పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు పేంటీ కిషన్ మంచే లక్ష్మిన్ వడ్ల రాజు గాజుల శ్రీనివాస్ ర్యాకం రాముచెంద్రం మంతురి వెంకటయ్య జిగిరి పర్శరాములు బోడుకే విట్టల్ %వీణ% సాజితు ర్యాకం పూర్ణ చందర్ ర్యాకం బుదయ్య కటికే నాగభూషణం ఇరుకోటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో నాలుగు నెలల్లో ఒడిశా నైనీ బ్లాక్ నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కావాలి



- నిర్వాసిత గ్రామ ప్రజలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సీఎస్ఆర్ పనులు, ఉపాధి అవకాశాలు కల్పించాలి
- కాలక్రమ ప్రణాళికతో ముందుకు సాగాలి
- అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు
- ఎనర్జీ సెక్రటరీ శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జీఎం కో ఆర్డినేషన్ దేవేందర్ ఇతర అధికారులతో సుదీర్ఘ సమీక్ష

హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

సింగరేణి సంస్థకు ఒడిశా రాష్ట్రంలో కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇంకా మిగిలిన పనులు వేగంగా పూర్తి చేసి నాలుగు నెలల్లో గని నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం సచివాలయంలో నైనీ బొగ్గు బ్లాకు పై ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్, ఇతర అధికారులతో ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ బొగ్గు బ్లాక్ కు సంబంధించి ఇటీవలనే ఆయన ఒడిశా రాష్ట్రంలో పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝితో చర్చించారు. అలాగే నిర్వాసిత గ్రామ ప్రజలతో, స్థానిక ఎమ్మెల్యే శ్రీ అగస్తి బెహరాతో కలిసి సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు బ్లాక్ నుంచి త్వరితగతిన ఉత్పత్తి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం,సింగరేణి యాజమాన్యం తరఫున తీసుకోవాల్సిన చర్యలు, కార్యాచరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

135 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన సింగరేణి తొలిసారిగా తెలంగాణ వెలుపల చేపడుతున్న ప్రాజెక్టు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ, కంపెనీ ప్రతిష్టను పెంచేలా మైనింగ్ చేపట్టాలని, స్థానికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు.

నైని బొగ్గు బ్లాక్ కు ఇప్పటికే అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో, సింగరేణికి ఆ రాష్ట్ర అటవీశాఖ ద్వారా బదలాయించిన 783.27 హెక్టార్ల అటవీ స్థలంలో చెట్ల లెక్కింపు, వాటి తొలగింపు, తదుపరి ఆ స్థలం అప్పగింత పై ఒడిశా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందున ఆ రాష్ట్ర అటవీశాఖ తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఈ పనులు వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపాలని ఆయన సింగరేణి సంస్థను ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక అధికారిగా నైనీ జనరల్ మేనేజర్ కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. అలాగే ఏకైక నిర్వాసిత గ్రామ ప్రజలతో తాను, స్థానిక ఛెండిపడ ఎమ్మెల్యే శ్రీ అగస్తి బెహరా, స్థానిక ప్రజాప్రతినిధి ల తో చర్చించిన విధంగా స్థానికులకు పునరావాస పథకం, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, గ్రామ యువతకు ఉపాధి అవకాశాలపై తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు.

అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి అంగీకరించిన విధంగా జరపడా నుంచి ఛెండిపడ వరకు గల ప్రస్తుత రోడ్డును విస్తరించడం, బలోపేతం చేయడం వంటి పనులు చేపట్టడంపై ఆ రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ సమన్వయం చేస్తూ త్వరితగతిని పూర్తి చేయడానికి చొరవ చూపాలని కోరారు.

అలాగే హై టెన్షన్ విద్యుత్తు లైను ను వెంటనే నిర్మించే విధంగా ఆ రాష్ట్ర విద్యుత్ శాఖ తో సంప్రదిస్తూ ముందుకు సాగాలని కోరారు. అలాగే పునరావాస, నష్టపరిహారం అంశాలపై చర్చించే ఆర్.పి.డి.ఏ.సి. మీటింగ్ ను అతి త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభానికి ఇంకా పూర్తి కావలసి ఉన్న మరికొన్ని పనులపై కూడా ఆయన అంశాల వారీగా చర్చించారు.

2015 లో సింగరేణికి నైనీ బొగ్గు బ్లాక్ ను కేటాయించినప్పటికీ గడచిన ప్రభుత్వ నిరాసక్తత వల్ల ఇప్పటికీ బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాలేదని, అయితే సింగరేణి పై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక చొరవ కారణంగా తాను స్వయంగా ఒడిశా రాష్ట్రం వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో అన్ని సమస్యల పరిష్కారానికి చర్చించడం జరిగిందన్నారు. నైనీ నుండి బొగ్గు ఉత్పత్తికి ఇప్పుడు పూర్తి సానుకూల పరిణామాలు నెలకొన్న నేపథ్యంలో నిర్ణీత కాలక్రమ ప్రణాళికను రూపొందించుకుని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే రోజువారీగా నిర్దేశించుకున్న పనుల ప్రగతి పై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు.

సమావేశంలో సంస్థ సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. బొగ్గు బ్లాకు పై ప్రత్యేక శ్రద్ధ చూపి మిగిలిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణి సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో సూచించిన ప్రకారం ప్రతి పనికి నిర్దేశిత కాలపరిమితిని విధించుకొని పూర్తి చేస్తామని, ఈ ఏడాది అక్టోబరు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వివరించారు.

## ఉద్యోగులకు రుణమాఫీ వర్తింపచేయాలి



రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి

హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

:లిరాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకూ రైతు రుణమాఫీని వర్తింపచేయాలని %ూ=ుఖూ% రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్. మల్లారెడ్డి మంగళ వారం రోజు మెదక్ లో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులు ను వారిని రైతు రుణమాఫీ పథకం నుంచి ఆహార భద్రత కార్డు లేని కారణంగా అనర్హులుగా ప్రకటించడం, రైతు రుణమాఫీ కి సంబంచిన జీ. వో. నంబర్ 567 లొ పొందుపరచడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. వ్యవసాయం కోసం తీసుకున్న రుణాలను మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా . ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను కూడా రుణమాఫీ పథకంలోకి తేవాలని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి కోరారు. ఆ నిబంధనలను మరోసారి సమీక్షించి రైతులందరికీ రైతు రుణమాఫీ ని వర్తింపచేయాలని సూచించారు. .

## ఐపీఎస్ ఉమేష్ చంద్ర పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

నీతి నిజాయితీ కలిగిన దివంగత నేత చదలవాడ ఉమేష్ చంద్ర పేరుమీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయాలని ఆలోచన రావడం ఎంతో అభినందనీయమని ఎస్పై ముత్తయ్య ప్రియదర్శని విద్యా సంస్థల చైర్మన్ రెడ్డి అన్నారు.

బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని కౌడిన్యా ఫంక్షన్ హాల్ లో ఉమేష్ చంద్ర ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. యువత సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు డ్రగ్స్ కు దరిచేరనీయ వద్దన్నారు. అవినీతి లంచగొండితనంపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనాధలను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సంస్థ పేరుతో పేదలను ఆదుకునేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు సమాజ హితం కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తన్నీరు ఉమేష్ , రవీందర్ ములకలపల్లి రాంబాబు కనకాంబరం, యువకులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్క విజేందర్ నియామకం



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లక్క విజేందర్ ని చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షులు గా ఎన్నుకున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లక్క విజేందర్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం ఇచ్చిన పెద్దలు నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్ కి చెన్నరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ కి మండల కమిటీ నాయకులకు గ్రామ కమిటీ నాయకులకు యువజన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని నూతనంగా గ్రామ కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఎన్నికైన లక్క విజేందర్ అన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం 19వ బోనాలు ఉత్సవం పోస్టర్లు ఆవిష్కరణ



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం దండు మల్కాపురం గ్రామ వద్ద 19వ బోనాల ఉత్సవం కార్యక్రమం 20 -7- 2024 శనివారం నుండి 22- 7- 2024 సోమవారం వరకు నిర్వహించుటకు ఏర్పాటుచేసిన వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దేవాలయం వద్ద ఆవిష్కరించడం జరిగింది. బోనాల ఉత్సవము నందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పార్ధులు కాగలరని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు చిలుకూరి మల్లారెడ్డి, బుర్ర స్వామి గౌడ్, ముదిగొండ రమేష్, గుండు శ్రీహరి గౌడ్, చిట్టంపల్లి జంగయ్య, ఈడుదుల విజయ్, గంగాధర గణేష్, అత్తాపురం అంజిరెడ్డి, ఎలువర్తి రవీందర్, గుర్రం పోచయ్య, మీసాల బాలమణి, గుండ్ల చంద్రశేఖర్, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, బాలగోని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల నిండుగా వినుకొండ తొలి ఏకాదశి కొండ పండుగ

- వినుకొండ నియోజకవర్గ ప్రజలు శుఖ శాంతులతో వర్థిల్లాలి ఎమ్మెల్యే జీవి
- అత్యంత ఘనంగా తొలి ఏకాదశి తిరునాళ్ల
- పోటెత్తిన భక్త సందోహం ఆనందోత్సాహాలతో దైవ దర్శనం
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు
- అత్యంత త్వరితగతిన రామలింగేశ్వర ఆలయం, ఘాట్ రోడ్డు నిర్మాణం చేపడతాం ఎమ్మెల్యే జీ.వీ
- అఖండ జ్యోతి ప్రజ్వలన లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే యస్.పి, మాజీ ఎమ్మెల్యే





హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

వినుకొండ పట్టణంలోని కొండపై వేంచేసి యున్న గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి తిరుణాల మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. రామలింగేశ్వర స్వామి ఆలయం నిర్మాణంలో ఉండటం వల్ల తొలి ఏకాదశి పండుగ సందర్భంగా భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు కొండపై దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో బాల ఆలయం ఏర్పాటుచేసి గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు ప్రత్యేక పూజలకు హాజరుకాగా వారికి పేద పండితులు ఆశీర్వచనంతో ఘనంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆయన కృపకు పాత్రులయ్యారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. అమ్మ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదానం స్టాల్స్ సందర్శించారు. విశ్వహిందూ పరిషత్, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఏర్పాటుచేసిన అన్నప్రసాదాలు, త్రాగునీటి కేంద్రాలను, వైద్య శిబిరాలను సందర్శించి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆలయం, కొండ ఘాట్ రోడ్డు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని పూర్తిచేసే బాధ్యత స్వామి వారు తనకు కల్పించడం భాగ్యమని, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి త్వరితగతిన దేవాలయం, కొండపైకి తారు రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు. ఆలయ నిర్మాణానికి నూతన కమిటీ, ఘాట్ రోడ్డు నిర్మాణానికి మొదట ప్రారంభించిన కమిటీ సభ్యుల భాగస్వామ్యం, ప్రజల సహాయ సహకారాలు ఆశీస్సులతో పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వచ్చు మెట్ల మార్గం తొలగించారని, త్వరలో మెట్ల నిర్మాణం చేపట్టి భక్తుల అభీష్టం మేరకు మెట్ల మార్గం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టిడిపి ప్రభుత్వంలో పట్టణానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. గోదావరి పెన్నా నదుల అనుసంధానం వలన సాగర్ కుడి కాలువకు భవిష్యత్తులో సాగు, త్రాగునీరు సాగర్ కుడికాలువకు రావాలని భగవంతుని ప్రార్థించడం జరిగిందన్నారు. అలాగే వినుకొండ ప్రాంతంతోపాటు, పల్నాడు జిల్లా అభివృద్ధి చెందాలని అందుకు దేవుడు తనకు మరింత శక్తిని ప్రసాదించాలని కోరినట్లు తెలిపారు. హిమాలయ గురూజీ కొండపై అఖండ జ్యోతి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. వినుకొండ ప్రాంతం గొప్పగా అభివృద్ధి చెందేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని అందుకు వినుకొండ నియోజకవర్గ ప్రజలందరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కోరారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నకొండపై భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదాలు, త్రాగునీరు కేంద్రాలను ఏర్పాటుచేసి సేవలందించడం పట్ల తన సతీమణి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతిని ఆయన అభినందించారు. తొలి ఏకాదశి తిరునాళ్లకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కొండ క్రింద నే ద్విచక్ర వాహనాలు నిలిపెందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు కొండ క్రింద నుండి ఘాట్ రోడ్ లో నడుచుకుంటూ కొండపైకి వెళ్లి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఆర్.టి.సి 27 బస్సు సర్వీసులు నడిపారు. నడచి వెళ్లే భక్తులకు ఘాట్ రోడ్ మార్గం లో మంచి నీళ్ళు, మజ్జిగ ఏర్పాట్లు చేశారు. కొండపై వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద కొబ్బరికాయల వ్యాపారి అధిక ధరకు విక్రయిస్తుండగా ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు సందర్శించి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొబ్బరికాయ 30-40 రూపాయలు మాత్రం విక్రయించాలని ఆదేశాలిస్తే అధిక ధరలకు విక్రయించడం ఏమిటని దేవదాయ శాఖ అధికారులను ఆయన నిలదీశారు. ఉద్యోగాలు చేయాలా లేదా అంటూ మీ సహకారం లేకుండా ఎందుకు అధిక ధరలకు విక్రయిస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల వద్ద దోపిడీ చేస్తే సహించేది లేదని , నిర్ణయించిన ధరలకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులకు ఆదేశించారు. తొలి ఏకాదశి, మొహరం పండుగలు ఒకేరోజు వచ్చినప్పటికీ వినుకొండలో హిందూ ముస్లింలు ఐక్యతతో మతసామరస్యానికి నిదర్శనంగా పండుగలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనం వినుకొండ ప్రజలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. తొలి ఏకాదశి పండుగ, వినుకొండ శ్రీ రామలింగేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవం, మొహరం పండుగ ఒకేరోజు వచ్చినప్పటికీ ముస్లింలు హిందువులపై అభిమానం, గౌరవంతో ముస్లిం సోదరులు మొహరం పండుగను జరుపుకొని ఊరేగింపును గురువారం నిర్వహించుకునేలా నిర్ణయం తీసుకోవడానికి చూస్తే వినుకొండలో ముస్లింలు హిందువులకు మధ్య ఉన్న ఐక్యతకు అద్దం పడుతుందన్నారు. ముస్లిం సోదరులు తీసుకున్న నిర్ణయాన్ని ఎమ్మెల్యే అభినందించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ తొలి ఏకాదశి పండుగ అంటే ఊరంతా పండుగని, నేడు వినుకొండ రామలింగేశ్వర స్వామి తిరుణాళ్లకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పునర్ వైభవం వచ్చిందన్నారు. త్వరలో ఆలయ నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, ఘాట్ రోడ్డు తారు రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే సహకారంతో పూర్తీ అవుతుందని తెలిపారు. హిందూ ముస్లిం ల ఐక్యతకు వినుకొండ పట్టణం నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావులు ఉత్సాహంగా కొండపై ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లు అన్నదాన కేంద్రాలు పరిశీలించి భక్తులను పలకరిస్తూ అభివాదం చేస్తూ ఉత్సహ పరిచారు. ఎమ్మెల్యే పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు ఘనంగా చేశారు. తొలి ఏకాదశి పండుగ లో ముఖ్య ఘట్టం అఖండ జ్యోతి ప్రజ్వలన ఈ కార్యక్రమం అఖండ జ్యోతి ప్రదాత నిత్య అన్నదాత పూజ్యశ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సులతో శాంతి ఆశ్రమం ట్రస్టు వినుకొండ వారి ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీవి మాజీ ఎమ్మెల్యే మక్కెన పట్టణంలో జరిగే పండుగ సందడిలో ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ కార్యక్రమాల ఆసాంతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లతో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్, డ్రగ్స్ పై నాచారం పోలీస్ ల అవగాహన




హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సూచనల మేరకు నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ సెయింట్ ఆన్స్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ అండ్ యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత జీవితం సమాజంపై మాదకద్రవ్యాల ప్రభావం మరియు సైబర్ బాధితులుగా ఎలా ఉండకూడదని విద్యార్థులకు ఇన్స్ పెక్టర్ రుద్వీర్ కుమార్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బిసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన

**ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి**



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగిందన్నారు. అప్పటి నుండి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా పాలన గురించి ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి కి తెలియజేశామని పేర్కొన్నారు. విద్య వైద్యం రెండూ కూడా ప్రభుత్వ ప్రాదాన్యత అంశాలని, నిరుద్యోగులకు ప్రభుత్వం ఎపుడూ అండగా ఉంటుందని, ఎవరూ అధైర్య పడవద్దని మంత్రి పేర్కొన్నట్టు తిరుపతి తెలిపారు. నిరుద్యోగులు పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించాలని జీవితంలో స్థిరపడాలని ఆశించారన్నారు. ఈ కార్యక్రమంలో పులిగంటి వేణుగోపాల్ కాంగ్రెస్ నాయకులు, శివశంకర్, పులిగంటి సురేష్, రవీందర్, రాజేందర్, కుమార్, శ్రీనివాస్, ప్రసాద్, సంతోష్, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా చేసుకునే పండగ మొహరం



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

అంగరంగ వైభవంగా కత్రిమల లో.మొహరం వేడుకలు

గుంతకల్లు నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో మొహరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అందులో భాగంగానే పామిడి మండలం కత్రి మల గ్రామంలో గత తొమ్మిది రోజుల నుండి కనీవిని ఎరుగని రైతులు కుల మతాలకు అతీతంగా వేడుకలు జరుపుకున్నారు బుధవారం దేవుళ్ళు ఊరేగింపు సమయంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ మసీదు దగ్గరికి వచ్చి దేవుని దర్శనం కోసం వందలాది మంది బారులు తీరారు ఇక్కడ ఉన్నటువంటి మసీదులో అనంతపురం జిల్లాలో గూగూడు అయిన తర్వాత క త్రి మల గ్రామంలో మహిమగల దేవుడు. కొలిచిన వారికి కొండంత దేవుడుగా పిలువబడే పెద్ద దేవుడు అని చుట్టు ప్రక్కల గ్రామాల.వారందరూ వందలాది మంది వస్తూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహబూబ్ పిరా. కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో అతి చిన్న వయసులోనే పీర్ల పండగ చేయాలని దృఢ సంకల్పంతో.గ్రామ పెద్దలను ఆధ్వర్యంలో భక్తాదులు మొహరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా ఏకలవ్య జయంతి

హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

ఏకలవ్య జయంతి సందర్భంగా ఎద్దులపల్లి గ్రామంలో ఏకలవ్య కులానికి చెందిన ఎరుకుల వారందరూ ఏకలవ్య జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అయినా వెంకటరమణమ్మ వారి భర్త అయినా వీరాంజనేయులు పాల్గొన్నారు వారు ఏకలవ్య జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు



# రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం..



ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి...

హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ప్రజాభవన్ లో బుధవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క సమక్షంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా రైతుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బురదమయమైన రోడ్లు ఇబ్బంది పడుతున్న ప్రజలు



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

చెన్నారావు పేట మండలం మండలంలోని అమీనాబాద్ గ్రామం మామిండ్లపల్లి లో ఇటీవల కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ బురద భయం కావడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వాలు మారినా మా రోడ్లు మాత్రం మారటం లేదని బురధమయమై ఉంటున్నాయని ఈ ప్రభుత్వం లో అయిన రోడ్లు నిర్మాణం చేపట్టలని వారు కోరారు .ప్రభుత్వ అధికారులు స్పందించక పోతే మా కాలనీ వాసులు ఆందోళన చేపడ్తామని నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మేడి రమేష్ మహేందర్ సాంబారెడ్డి మల్లాడి వీరా రెడ్డి ఐలయ్య కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ కి వినతి



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

కంటోన్మెంట్ నియోజకవర్గం సాయిబాబా ఆర్ట్స్ బస్తివాసులు బుధవారం డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయించాలని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూడా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇళ్ల పట్టాలు అందిస్తానని మాట ఇచ్చారు,అని మాట ఇచ్చిన ప్రకారం అర్హులైన అందరికీ ప్రజా పాలన మన ప్రభుత్వంతో మాట్లాడి ఇల్లు కేటాయింపులకు కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. శ్రీను,చిన్న రాయుడు, సురేష్,బాబు,నాగయ్య,చెన్నమ్మ, మంగమ్మ,జానకమ్మ,నాగేశ్వరమ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మడ్ పోర్ట్ బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి ఉత్తరయ్య హాట్స్, కౌవంరయ్య హాట్స్,అంబేద్కర్ హాట్స్, బస్తీలలో బస్తి పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ బుధవారం పర్యటించారు,బస్తీ వాసులను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తివాసులు డ్రైనేజ్,రోడ్లు,మంచినీరు సదుపాయం,దోమల బెడద, నల్లాలు, సమస్యలు ఉన్నాయి అన్ని వివరించారు...ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. బస్తీలో మంచినీరు ట్యాంక్ పగిలిపోవడంతో ఎమ్మెల్యే పరిశీలించి వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి కొత్త ట్యాంకు ఏర్పాటు చేయాలని సూచించారు,అనంతరం ఉత్తరయ్య హాట్స్ బస్తీ వాసి ప్రమాదవశాత్తు కాళ్లు పడిపోవడంతో మంచానికి పరిమితమయ్యారు వారిని ఎమ్మెల్యే శ్రీ గణేష్ పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించి,వైద్యం కోసం గాంధీ సూపరెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.. కాంగ్రెస్ నాయకులు,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రంగ రంగ వైభవంగా తొలి ఏకాదశి పండుగ

### చల్మెడ తిరుమలనాథ గుడిలో వెంకటేశ్వర కళ్యాణం

### -హిందువుల పండగలు ఏకాదశి నుండే ప్రారంభం



హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

: హిందువులు "తొలి ఏకాదశి" పండగ ను భూదవారం రంగ -రంగ వైభవంగా జరుపుకున్నారు. వివిధ ఆలయాలలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో జరిగాయి. అందులో భాగంగా చల్మెడ గ్రామంలో తిరుమలనాథ ఆలయంలో అలివేలుమంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం ను శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొడుకులు కోడల ద్వారా జరిపించారు. అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుమలనాథ దేవాలయంలో ప్రతి ఏటా కళ్యాణ మహోత్సవం శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేస్తున్నట్లు బ్రాహ్మణులు తెలిపారు. బుధవారం తొలి ఏకాదశి పండుగ నుండి హిందువుల పండుగలు ప్రారంభం అవుతాయి. ప్రతి ఏటా ఆషాడ మాసం, శుక్లపక్షం ఏకాదశి రోజున "తొలి ఏకాదశి" పండుగను హిందువులు ఘనంగా జరుపుకుంటారు. నేటి రోజున హిందువుల దైవం "శ్రీ మహావిష్ణువు" నిద్రలోకి వెళ్ళిపోతారు. తిరిగి కార్తీక మాసం శుక్లపక్షం ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు మేలుకుంటారు. ఆషాడం ఏకాదశి నుండి శ్రావణం, భాద్రపదం, ఆశ్వయుజం, కార్తీక%శీ% శుక్ల పక్ష ఏకాదశి వరకు గల 4 మాసాల కాలాన్ని,"చతుర్మాసపర్వ దినాలు" ఉంటారు."తొలి ఏకాదశి" ని సర్వపాపహారిగా పిలుస్తారు?. విష్ణ ప్రీతికరమైన తొలి ఏకాదశి నాడు ఉపవాసం, తీర్థక్షేత్రాల సందర్శనం ముఖ్యవిధులు?. శ్రీమహావిష్ణువు యోగనిద్రకు ఉపక్రమించే ఏకాదశి కనుక దీనినే "శయన ఏకాదశి" అంటారు.ఈ ఏకాదశి తరువాత దక్షిణాయనం ప్రారంభమవుతుంది. దాంతోపాటే మన హిందువుల పండుగలు వరస కడతాయి.పదకొండో రోజును, ఇరవై ఏడో రోజును కూడా "ఏకాదశి" అనే పిలుస్తారు. పౌర్ణమికి ముందు ఒకటి,అమావాస్యకు ముందు ఒకటి వస్తుంటాయి. మొత్తంమీద ఏడాదిలో 24 ఏకాదశులు వస్తాయి.అధికమాసం ఉంటే ఈ సంఖ్య 26 కు పెరుగుతుంది.ఏకాదశి తిథి విష్ణువుకు ప్రీతికరమైంది. ఆషాఢ శుక్ల ఏకాదశి మరింత పవిత్రమైనది. దీనిని "శయన ఏకాదశి" అని అంటారు.ఆ రోజు యోగనిద్రకు ఉపక్రమించే విష్ణువు మళ్ళీ నాలుగు నెలల తర్వాత, కార్తిక శుద్ధ ఏకాదశి నాడు యోగనిద్రను చాలిస్తాడు.ఈ నాలుగు నెలలూ పీఠాధిపతులు చాతుర్మాస్య దీక్షలు చేస్తుంతారు.

### తొలి ఏకాదశి తో కాల గమన%శీ

% తొలి ఏకాదశి రోజు నుంచి భూమిపై రాత్రి సమయాలు పెరుగుతాయి.అంటే నిద్రా సమయా లు పెరుగుతాయి. దానికి అనుగుణం గా దైనందిన కార్యకలాపాలను నిర్వహించుకోవాలని చెప్పడానికే పెద్దలు ఇటువంటి పండుగను ఏర్పరచారు. విష్ణువు అంటే సర్వవ్యాపి అని అర్థం.విష్ణువు అనే పదానికి సూర్యుడు అని అర్థం కూడా చెబుతారు.సూర్యనారాయణుడు అనేది అందుకే. తొలి ఏకాదశిలో సూర్య ప్రస్తావన కనిపిస్తుంది.ఎలా అంటే...అప్పటివరకు"ఉత్తరాయణం" లో ఉత్తర దిక్కుగా ప్రయాణించిన సూర్యుడు, తొలి ఏకాదశి రోజు తరువాత నుంచి, "దక్షిణాయణంలో కి ప్రవేశించి,దక్షిణ దిక్కు కు వాలు తాడు. అంటే,నేటి నుండి "దక్షిణాయనం" ప్రారంభమవుతుంది .ఇలావాలట% శీ% నే నిద్రపోవడం గా భావించడం వల్ల, ఆ భావనే ప్రచారంలోకి వచ్చినట్టు కనిపిస్తుంది.

### పురాణ-కథలు

భవిష్యోత్తర పురాణంలో కృష్ణుడు-ధర్మరాజుకు ఏకాదశి మహిమ గురించి వివరించాడు. తాళజంఘుడు అనే రాక్షసుని కుమారుడైన మురాసురునితో యుద్ధం చేసే సమయంలో విష్ణువు శరీరం నుంచి 'ఏకాదశి' కన్య జన్మించింది. ఆమె అంటే, విష్ణువు కు ఎంతో ఇష్టమని పలు పురాణ కథలు పేర్కొంటున్నాయి. ఏకాదశీ వ్రతాన్ని ఆచరించిన రుక్మాంగదుడు మోక్షాన్ని పొందిన కథ పురాణ ప్రసిద్ధం.ముఖ్యంగా తొలి ఏకాదశి నాడు సతీ-సక్కు బాయి మోక్షం పొందింది. షట్చక్రవర్తు లలో ఒకడైన మాంధాత రాజ్యం లో ఒకసారి-తీవ్రకరవు వచ్చింది. దానితో, ప్రజలు పడరాని పాట్లు పడుతుంటే అంగీరసుడి సూచన మేరకు శయనైకాదశి వ్రతాన్ని భక్తితో నిర్వర్తించాడు. ఆ వ్రతఫలంతో మంచి వర్షాలు కురిసి దేశం సుభిక్షమై కరవు తీరి ప్రజలు సుఖపడ్డారన్నది పురాణ గాథ.

### ఉపవాసం - ఆరోగ్యం

ఏకాదశి అంటే పదకొండు. 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 1 మనస్సు కలిపి మొత్తం 11టిని,మనిషి తన అధీనంలోకి తీసుకువచ్చి, వాటినన్నటినీ ఒకటిగా చేసి, అప్పుడు దేవునికి నివేదన చేయాలి. దీని వలన మనిషికి-సహజంగా అలవడే బద్ధకం దూర%శీ% ఆవుతుందని, రోగాలు దరిచేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని అంటారు. ఉపవాసం చేయడం వల్ల జీర్ణకోశం శుభ్రమై, దేహం నూతనోత్తేజాన్ని సంతరించుకుంటుంది. కఠినమైన రోగాలనుంచి తట్టుకునే శక్తిని ప్రసాదిస్తుంది. ఉపవాస సమయంలో ఆహారం విషయంలో కొన్ని నిషేధాలు పాటిస్తారు.తొలి ఏకాదశినాడు విష్ణుభక్తులు జొన్న పేలాలు బెల్లం కలిపి దంచి పిండి చేస్తారు?. ఆ పేలపిండినే విష్ణువుకు నివేదించి, ఉపాహారంగా తీసుకుని, ఉపవాసం చేస్తారు.తొలిఏకాదశి నాడు ఉపవాస జాగారాలతో, విష్ణువు ను పూజించడం వల్ల, జన్మజన్మల పాపాలు నశిస్తాయని నమ్మకం.



# మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసానికి శ్రీనివాస్ యాదవ్ కి ఆహ్వానం

హైదరాబాద్,జూలై17 అక్షరం న్యూస్)

మహంకాళి అమ్మవారి జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో ఈ నెల 21 వ తేదీన జరిగే సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతర, బోనాల ఉత్సవాలు, 22 వ తేదీన నిర్వహించే రంగం కార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ ఆలయ ఈ.ఓ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆహ్వానాన్ని అందజేశారు. ఈ. సందర్భంగా ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ఆహ్వానం తో పాటు ప్రసాదాలను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు అందజేశారు. అమ్మవారి దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తారని, వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ మనోహర్ రెడ్డి, చైర్మన్ కామేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీహరి తదితరులు ఉన్నారు.

### దక్కన్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో...

ఈ నెల 21 వ తేదీన జరిగే శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతర, బోనాల ఉత్సవాలకు హాజరుకావాలని దక్కన్ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఆహ్వానించారు. బుధవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని తన నివాసంలో దక్కన్ మానవ సేవా సమితి కమిటీ సభ్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఆహ్వానం అందజేసిన వారిలో అధ్యక్షులు ధరం వీర్ ఆర్య, కార్య నిర్వహణ అధ్యక్షుడు కొంక రఘుమోహన్, కార్య నిర్వహణ కార్యదర్శి సి. కే.నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి దయానంద, ప్రభాకర్, కమల్ కుమార్, వసుంధర మోహన్, తదితరులు ఉన్నారు.





# చిత్రోదయం

## ఫిలిమ్ ఫేర్ అవార్డుల్లో బలగం సత్తా







హైదరాబాద్, జూలై 17 అక్షరం న్యూస్)

టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజ్ బ్యానర్‌లో జబర్దస్త్ కమెడియన్ దర్శకుడు వేణు డైరెక్షన్‌లో వచ్చిన బ్లాక్ బస్టర్‌చిత్రం 'బలగం' చిత్రం 2024 ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ సత్తా చాటింది. ఈ చిత్రం ఏకంగా 8 కేటగిరీల్లో నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని దిల్ రాజ్ ఎక్స్ వేదికగా వెల్లడించాడు. తాజాగా ఈ ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ సంగీతం, ఉత్తమ లిరిక్స్, ఉత్తమ సహాయ నటితో పాటు ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్( మేల్, ఫిమేల్) కేటగిరీల్లో నామినేట్ అయ్యింది. ఇక అవార్డు ఫలితాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు ఫిల్మ్ ఫేర్ ప్రకటించింది. ఈ చిత్రంలో ప్రియదర్శి , కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు.తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో గత ఏడాది విడుదల అయిన ఈ చిత్రం బాక్సాఫీస్ మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా పలు అవార్డులు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమాను తెలంగాణలోని ప్రతి పల్లె చూసిందంటే ప్రేక్షకులు ఎంత నచ్చిందో అర్థం చేసుకోవచ్చు.

## సర్దార్-2 షూటింగ్‌లో విషాదం

### ప్రమాదవశాత్తు స్టంట్ మాస్టర్ ఎజుమలై మృతి

హైదరాబాద్, జూలై 17 అక్షరం న్యూస్)



కోలీవుడ్ స్టార్ హీరో కార్తి హీరోగా నటించిన సర్దార్ మూవీకి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న సర్దార్ 2 షూటింగ్ సెట్‌లో ప్రమాదం జరిగింది. తాజా సమాచారం ప్రకారం భారీ యాక్షన్ షెడ్యూల్‌ను తెరకెక్కించే సమయంలో ప్రముఖ ఫైట్ మాస్టర్ ఎజుమలై కిందపడి మరణించినట్లు తెలుస్తోంది. అలాగే ఈ ఘటనలో మరో ఇద్దరు అసిస్టెంట్ఫైట్ మాస్టర్‌లకు తీవ్రగాయాల య్యాయి. ఈ పోరాట సన్నివేశాలను దాదాపు 20 అడుగుల ఎత్తు నుంచి తీస్తుండగా ఎజుమలై కిందపడి మృతి చెందాడు. ఇక ఎజుమలైకు ఛాతిలో తీవ్రంగా దెబ్బ తగలడంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూనే మృతి మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. అపుడు హీరో కార్తీ కూడా షూటింగ్ స్పాట్?లో ఉన్నారని సమాచారం. దీంతో సర్దార్ 2 ఫస్ట్ షెడ్యూల్ లో ఇంతటి ప్రమాదం జరగడం పట్ల చిత్ర బృందం తీవ్ర దిగ్బ్రాం÷-రతి చెందుతున్నారు. గతంలో ఇండియన్ 2 షూటింగ్?లో కూడా ÷ట్ మాస్టర్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఇపుడు సర్దార్ 2 షూటింగ్ ప్రమాదంతో తమిళ సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. 'సర్దార్ 2' షూటింగ్‌లో జరిగిన ప్రమాదం మీద చెన్నైలోని విరుగంబాక్కమ్ స్టేషన్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ స్టార్ట్ చేశారు. ఈ ప్రమాదంతో స్టంట్ సీక్వెన్సులు తీసే సమయంలో మూవీ యూనిట్స్ తీసుకునే సేఫ్టీ ప్రికాషన్స్ మీద మరొకసారి చర్చ మొదలు అవుతోంది.ఇటీవలే జూలై 15న సర్దార్ 2 షూటింగ్ ను చెన్నైలో గ్రాండ్ స్టార్ట్ చేశారు మేకర్స్. సర్దార్ మూవీ తెలుగులో విడుదలై సూపర్ హిట్ అయింది.స్పై యాక్షన్ థ్రిల్లర్?గా వచ్చిన ఈ మూవీలో కార్తీ డ్యూయల్ రోల్స్ లో నటించారు.పోలీస్‌గా,దేశ రక్షణ కోసం పోరాడే సీక్రెట్ ఏజెంట్ గా నటించి సక్సెస్ అందుకున్నారు. డైరెక్టర్ పి.ఎస్.మిత్రన్ తెరకెక్కించిన సర్దార్ మూవీని మంచి సామాజిక సందేశంతో తెరకెక్కించి సక్సెస్ అయ్యారు.దీంతో సర్దార్ 2మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి.

## జాన్వీకపూర్ హిందీ చిత్రం 'ఉలాజ్' ట్రైలర్ విడుదల

హైదరాబాద్, జూలై 17 అక్షరం న్యూస్)



జాన్వీకపూర్ లీడ్ రోల్‌లో నటించిన హిందీ చిత్రం 'ఉలాజ్'. నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ సుధాన్షు సారియా దర్శకత్వం వహించాడు. గుల్షన్ దేవయ్య, రోషన్ మాథ్యూ, రాజేష్ థాయ్‌లాంగ్, మియాంగ్ చంగ్, సచిన్ ఖేడ్‌కర్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అయిన సుహానా భాటియా... లండన్ రాయబార కార్యాలయంలో యంగెస్ట్ డిప్యూటీ హై కమిషనర్‌గా సెలక్ట్ అయినట్టు ట్రైలర్ ప్రారంభంలోనే చూపించారు. తన ఫ్యామిలీ బ్యాగ్రౌండ్, ఇంటి పేరు వల్లే చిన్న వయసులో ఆమెకు అంత పెద్ద పదవి దక్కిందంటూ కొలీగ్స్ తనపై నెపోటిజం కామెంట్స్ చేస్తారు. మరోవైపు ఓ అండర్ కవర్ ఏజెంట్ నుంచి ఆమెకు ఓ చాలెంజ్ ఎదురవుతుంది. రాయబార కార్యాలయం నుంచి రహస్య సమాచారం లీక్ అవడం, అదే సమయంలో 24 గంటలు ఆమె కనిపించకపోవడంతో ఆమెపై అనుమానాలు వ్యక్తం అవుతాయి. ఆ పద్మవ్యూహం నుంచి తప్పించుకుని, తన నిజాయితీని ఆమె ఎలా నిరూపించుకుంది అనేది మెయిన్ కాన్సెప్ట్. రాజేంద్రగుప్తా, జితేంద్ర జోషి, వినీత్ జైన్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది.

## కల్కి విజయం ప్రభాస్‌కు రొటీన్ కావచ్చు...

### గొప్పచిత్రంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా: అమితాబ్



హైదరాబాద్, జూలై 17 (అక్షరం న్యూస్)

ప్రభాస్ హీరోగా అమితాబ్‌బచ్చన్ కీలక పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'కల్కి 2898 ఏడీ' రూ.1000 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకెళ్తోంది. ప్రపంచవ్యాప్తంగా తమ చిత్రానికి వస్తోన్న విశేష స్పందనపై అమితాబ్ బచ్చన్ ఆనందం వ్యక్తంచేశారు. 'కల్కి' ఘన విజయంలో భాగమైన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. ప్రేక్షకుల అభిమానం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సక్సెస్‌లు ప్రభాస్‌కు రొటీన్‌గా మారాయని.. ఇటీవల కాలంలో ఆయన నటించిన చాలా చిత్రాలు రూ.1000 కోట్ల క్లబ్‌లోకి వచ్చాయని తెలిపారు. 'నా వరకూ ఇలాంటి గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ఈ చిత్రాన్ని నేను ఎంతగా ఎంజాయ్ చేశానో చెప్పడానికి మాటలు చాలడం లేదు. ఇప్పటికే నాలుగుసార్లు సినిమా చూశా. సినిమా చూసిన ప్రతిసారీ ఏదోఒక కొత్త విషయాన్ని తెలుసుకుంటూనే ఉన్నా అని ఆయన చెప్పారు. నాగ్ అశ్విన్ విజన్, అశ్వనీదత్, ప్రియాంక, స్వప్న పనితీరును ఆయన ప్రశంసించారు. ఎపిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీగా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ రూ.1000 కోట్లకు పైగా రాబట్టినట్లు చిత్రబృందం తెలిపింది. అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్‌హాసన్.. సుప్రీంయాస్కిన్‌గా కీలకపాత్రలు పోషించారు. విజయ్ దేవరకొండ (అర్జునుడు), దుల్కర్ సల్మాన్ అతిథి పాత్రల్లో అలరించారు. సినిమా ఆరంభంలో బౌంటీ ÷టైర్ భైరవగా సందడి చేసిన ప్రభాస్.. చివరిలో కర్ణుడిగా కనిపించి పార్ట్-2పై మరిన్ని అంచనాలు పెంచేశారు.

## అమెరికాలో యాక్సిడెంట్‌కు గురయ్యా

### అందుకే చిత్రాలను తీసుకుని రాలేకపోయా: నవీన్ పోలిశెట్టి

ప్రేక్షకులకు యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి సారీ చెప్పారు. గత కొంతకాలంగా ఆయన సినిమా ఇండస్ట్రీలో కనిపించడం లేదు. అలాగే ఆయన సినిమాల అప్‌డేట్స్ కూడా ఏమీ రావడం లేదు. దీంతో ఆయన అభిమానులు ఎక్కడ డిజప్పాయింట్ అవుతారో అని చెప్పి.. అసలు ఏం జరిగిందో ఆయన క్లారిటీ ఇస్తూ ఓ లేఖను విడుదల చేశారు. ఇటీవల ఆయన అమెరికాలో యాక్సిడెంట్‌కి గురైన విషయం తెలిసిందే. ఈ యాక్సిడెంట్‌లో ఆయనకు తీవ్రంగానే గాయపడినట్లుగా ఇప్పుడాయన విడుదల చేసిన లేఖ చూస్తుంటే తెలుస్తోంది. నవీన్ పోలిశెట్టి ఈ లేఖలో ఏం చెప్పారంటే.. ఈరోజు మీతో నేనొక పర్సనల్ విషయాన్ని షేర్ చేసుకోవాలనుకుంటున్నాను. దురదృష్టవశాత్తూ, నాకు చేతి బోన్‌కి తీవ్రమైన మల్టిపుల్ ఫ్రాక్చర్స్ అయ్యాయి, కాలికి కూడా ఇంజురీ అయ్యింది. ఇది నాకు చాలా టఫ్ అండ్ పెయిన్ ఫుల్ టైమ్. ముఖ్యంగా క్రియేటివ్ యాంగిల్‌లో. ఈ ఇంజురీ వల్ల నేను ఫాస్ట్‌గా మీ ముందుకు నా ఫిలిమ్స్‌ని తీసుకురాలేక పోతున్నందుకు సారీ. గత కొన్ని రోజులు చాలా టఫ్‌గా గడిచాయి. నేను కంప్లీట్‌గా రికవర్ అయ్యి, మీకు నా బెస్ట్ ఎనర్జిటిక్ వెర్షన్‌ని చూపించడానికి మెడికల్ ప్రొఫెషనల్స్ సహాయంతో వర్క్ చేస్తున్నాను. కానీ దానికి కొన్ని నెలలు టైమ్ పడుతుంది. నేను ముందు కంటే స్టాం÷-రగ్‌గా, హెల్దీగా కమ్ బ్యాక్ అవ్వాలని గట్టిగా ప్రయత్నిస్తున్నాను. గుడ్ న్యూస్ ఏంటంటే, ఇప్పుడు డెవలప్మెంట్‌లో ఉన్న నా అప్‌కమింగ్ ఫిలిమ్ స్క్రిప్ట్స్ అద్భుతంగా, మీకు బాగా నచ్చే విధంగా రూపుదిద్దుకుంటున్నాయి. నేను పూర్తిగా రికవర్ అయ్యాక వాటి షూటింగ్ మొదలుపెడతాను. మీ లవ్ అండ్ ఎంకరేజ్‌మెంటే నాకు అన్నీ. నేను తిరికి మీ ముందుకు రావాలన్న ఆశకి అవే మోటివేషన్. మీ సపోర్ట్‌కి, షేషన్స్‌కీ చాలా థ్యాంక్స్. అతి త్వరలో నేను మళ్లీ స్క్రీన్ మీద కనిపించి మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తాను. మీరు ఎప్పటిలాగే నా మీద మీ ప్రేమని కురిపించడానికి సిద్ధంగా ఉంటారని అనుకుంటున్నాను. లవ్, మీ జానేజిగర్' అని నవీన్ పోలిశెట్టి ఈ లేఖలో పేర్కొన్నారు.

# క్రీడోదయం

## చివరి 5 ఓవర్లలో భారత బౌలర్లు, ఫీల్డర్లు అద్భుతమైన ప్రదర్శన చేశారు

### రోహిత్ శర్మ సంచలన కామెంట్స్

2007లో ధోని సారథ్యంలో టీమిండియా టి20 వరల్డ్ కప్ గెలిచింది. ఆ తర్వాత 2014లో ఫైనల్ వెళ్లినప్పటికీ శ్రీలంక చేతిలో ఓడిపోయింది. మళ్లీ 10 సంవత్సరాల తర్వాత ఫైనల్ వెళ్ళింది. వెస్టిండీస్ లోని బార్బడోస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ లో దక్షిణాఫ్రికాతో తలపడింది. ఈ మ్యాచ్ లో టీమిండియా 176 రన్స్ చేసింది. 177 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 169 పరుగుల వద్ద ఆగిపోయింది. క్లాసెన్ 27 బంతుల్లో 52 పరుగులు చేసి, మెరుపు ఇన్నింగ్స్ ఆడినప్పటికీ.. ఉపయోగం లేకుండా పోయింది. ఓ ఎండ్ లో క్లాసెన్, మరో ఎండ్ లో డేవిడ్ మిల్లర్ ఉండడంతో దక్షిణాఫ్రికా విజయ సమీకరణం 30 బంతులకు 30 పరుగులుగా మారింది. అప్పటికి దక్షిణాఫ్రికా జట్టు చేతిలో ఆరు వికెట్లు చేతిలో ఉన్నాయి. మైదానం లోపల ఉన్న ఆటగాళ్లకు.. మ్యాచ్ చూస్తున్న అభిమానులకు భారత జట్టు విజయంపై ఏమాత్రం ఆశలు లేవు. ఈ స్థితిలో చివరి 5 ఓవర్లలో భారత బౌలర్లు, ఫీల్డర్లు అద్భుతమైన ప్రదర్శన చేశారు. ఫలితంగా భారత జట్టు అద్భుతమైన విజయం సాధించింది. కీలక సమయాలలో భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ సంచలన వ్యూహాలను అమలు చేసి దక్షిణాఫ్రికా జట్టుపై ఒత్తిడి పెంచాడు. వాస్తవానికి 15 ఓవర్ అక్షర్ పటేల్ వేశాడు. ఆ ఓవర్లో క్లాసెన్ చెలరేగిపోయాడు. ఆ సమయంలో ఏం చేయాలో రోహిత్ శర్మకు అర్థం కాలేదు.." ఒక్కసారిగా నా మైండ్ బ్లాంక్ అయిపోయింది. అటువంటి క్లిష్ట సమయంలో నేను మరో విధంగా ఆలోచించలేదు. అప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా స్పందించడం కీలకమనుకున్నాను. ప్రశాంతంగా మా ప్లాన్స్ అమలు చేయాలని భావించాను. దక్షిణాఫ్రికా విజయ్ సమీకరణం 30 బంతులకు 30 పరుగులుగా ఉన్నప్పుడు తీవ్రమైన ఒత్తిడికి గురైన మాట వాస్తవం. కానీ మా బౌలర్లు ఆ తర్వాతే 5 ఓవర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. దాన్నిబట్టి మేము ఎంత ప్రశాంతంగా ఉన్నామో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా పరాజయం చవిచూస్తామని సంకేతాలు కనిపించినప్పుడు నిరాశలో కూరుకుపోవడం సర్వసాధారణం. కాకపోతే మేము అలా నిరాశను దరి చేరనివ్వలేదు. సానుకూల దృక్పథాలను ప్రోది చేసుకోవడం ద్వారా మాది అద్భుతమైన జట్టని నిరూపించామని" రోహిత్ పేర్కొన్నాడు. దాదాపు 17 సంవత్సరాల తర్వాత టి20 వరల్డ్ కప్ గెలుచుకోవడంతో టీమ్ ఇండియా అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ముఖ్యంగా మ్యాచ్ గెలిచిన తర్వాత రోహిత్ ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యాడు. మైదానం పై అలానే పడుకుని ఉన్నాడు. నాలుగైదు సార్లు గట్టిగా నాక్స్ ఇచ్చాడు. హార్దిక్ పాండ్యా, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్లను గట్టిగా ఆలింగనం చేసుకున్నాడు. ఆ తర్వాత మైదానంపై జాతీయ జెండాను పాతాడు. ఔట్ ఫీల్డ్ పై పెరిగిన గడ్డిని తిన్నాడు. ఆ మట్టిని కూడా నోట్లో వేసుకున్నాడు.. అనంతరం ఈ మైదానం తనకు ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నాడు. ఫైనల్ మ్యాచ్లో హార్దిక్ పాండ్యా చివరి ఓవర్ లో అద్భుతాలు చేశాడు. ప్రమాదకరమైన మిల్లర్, జాన్సన్ ను ఔట్ చేశాడు. మరీ ముఖ్యంగా మిల్లర్ కు ఫుల్ టాస్ బంతి వేయగా అతడు బలంగా కొట్టాడు.. బౌండరీ లైన్ వద్ద ఉన్న సూర్య కుమార్ యాదవ్ అద్భుతమైన రిలే క్యాచ్ పట్టి డేవిడ్ మిల్లర్ ను పెవిలియన్ పంపించాడు. చివరి ఓవర్లో పాండ్యా రెండు వికెట్లు పడగొట్టి, 8 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఫలితంగా టీమిండియా ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది.

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 17 అక్షరం న్యూస్:** రామగిరి మండల కేంద్రంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు రామగిరి మండల మండల అధ్యక్షుడు బొద్దుల జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పిఎంపీ డాక్టర్లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంథని డివిజన్ ఆర్ఎంపి పీఎంపీల అధ్యక్షుడు కసివోజ్జుల విరాచారి, జిల్లా కోశాధికారి శంకర్, డివిజన్ సెక్రటరీ పైడయ్య లు హాజరై మాట్లాడారు.. సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇచ్చేందుకు జీవో జారీ చేయాలని, మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో తెలపడం సంతోషకరమన్నారు. అలగే గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారామెడికల్ బోర్డు ద్వారా కొంతమంది ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఎంపీపీలను గుర్తించలేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న శ్రీధర్ బాబు ఆర్ఎంపీ పీఎంపీల సమస్యల పరిష్కారం చేస్తానని మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన విదంగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్ఎంపి, పీఎంపీలను గుర్తించినందుకు మంథని డివిజన్ తో పాటు రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఆర్ఎంపి, పిఎంపీల, జనరల్ సెక్రెటరీ వొల్లాల మల్లేష్, ట్రెజరరీ అనిల్, ఉపాధ్యక్షులు రమేష్, సుభాష్, శంకర్, సురేష్, ఇజ్జగిరి రాజు, ఆనంద్, రాము తో పాటు సీనియర్ ఆర్ ఎంపీ, పీఎంపీ లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఏకలవ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి



**పెద్దపల్లి టౌన్ జూలై 17 అక్షరం న్యూస్ :** రాష్ట్రంలో ఏకలవ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధిని విడుదల చేయాలని ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు రేవెల్లి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెద్దపల్లి పట్టణంలో బుధవారం ఏకలవ్య జయంతి వేడుకలు తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు ఏకలవ్యుని చిత్రపటాని పూలమాల వేసి పూజలు చేశారు అనంతరం తిరుపతి మాట్లాడుతూ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ట్రైబల్ కార్యాలయం ఏర్పాటుచేసి ఎరుకల సభ్యులకు రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు ఎరుకల జాతి అభ్యున్నతికి ఏకలవ్యుని బాటలో నడవాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ప్రజా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ ఏకలవ్య సేవా సమితి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి దాసరి కిష్టయ్య లోకిని మల్లేష్ రేవెల్లి శీనయ్య మానుపాటి సంపత్ వెంకటేష్ సార్ల సాయిలు మానుపాటి ఆంజనేయులు వాల్మీకి సంఘం నాయకులు ట్యాంక్ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు

## వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం లేకుండా చూసుకోండి

**-డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర రెడ్డి**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 17 అక్షరం న్యూస్:** బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు..రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిని బుధవారం డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర రెడ్డి సందర్శించారు. వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రత చర్యలు, ప్రణాళికల వివరాలను ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు డైరెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ఓ.బి (మట్టి వెలికితీత) కాంట్రాక్టు కంపెనీవారు రోజువారి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, వర్షపు నీరు నిలవకుండా తగు చర్యలు చేపట్టాలని, నీటి పంపులు సక్రమంగా నడిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూసుకోవాలని, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. వారితోపాటు ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారి కె.రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు, మేనేజర్ కె.వి.రామారావు, ఎస్టేట్స్ అధికారి కే.ఐలయ్య, సర్వే అధికారి జీ.ఎల్.రాజు తోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**-రూ 24,670 నగదు, 04 మొబైల్స్ స్వాధీనం**



**జ్యోతి నగర్ జులై 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ఇంద్రనగర్ లోని ఒక ఇంట్లో మంగళవారం డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ లు రవి ప్రసాద్, రాజేష్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఏలీయా, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 04 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.24,670 నగదు, 04 మొబైల్స్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

**పట్టుపడిన వారి వివరాలు...**

1. మాచర్ల రాజేష్ s/o గంగారాం ఇంద్రనగర్. రామగుండం
2. పోముల కృష్ణ s/o మొండయ్య, మార్కెండేయ కాలనీ, గోదావరిఖని.
3. కాంపెల్లి నదు s/o లింగయ్య, ఆదివారంపేట, రామగిరి మండలం.
4. వొదనపల్లి రాంమోహన్ రావు s/o సుదర్శనం, గౌతమీ నగర్, ఎన్టీపీసీ

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి పెద్దపీట





**- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**

**నాగర్ కర్నూల్ జూలై 17(అక్షరం న్యూస్):** ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే కు ఉపాధ్యాయులు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా నూతన భవన నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గంలోని పలు పాఠశాలలలో నూతన భవన నిర్మాణాలను ఏర్పాటు చేసేందుకు దాతల సహకారాన్ని కోరడం జరిగిందని వారు కూడా స్పందించారని త్వరలో పలు పాఠశాలల్లో భవన నిర్మాణాలను చేపడతామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి గురుకుల విద్యాలయంలో తాగునీటి సమస్య మూత్రశాలల సమస్య నెలకొని ఉందని వాటిని పరిష్కరించాలని కోరారు వీటన్నిటిని పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు అధికారులు అధికారులు పాల్గొన్నారు.

# వేదిస్తున్న వైద్యులు, సిబ్బంది కొరత...







**- రోగులకు తప్పని ఇబ్బందులు...**
**- పట్టించుకోని అధికారులు...**
**- గార్ల సిహెచ్ సి ఆసుపత్రి లో వైద్యులు, సిబ్బందిని నియమించాలి...**
**- సిహెచ్ సి ఆసుపత్రి లో నేలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి...**
**- సిహెచ్ సి ఆసుపత్రి ముందు ఐద్వా ఆధ్వర్యంలో నిరాహార దీక్ష, భారీ ప్రదర్శన...**
**- గాడిపల్లి ప్రమీల ఐద్వా జిల్లా కార్యదర్శి...**

**మహబూబాబాద్ /గార్ల /జులై 17/అక్షరం న్యూస్:** గార్ల పట్టణ కేంద్రంలోని స్థానిక సిహెచ్ సి ఆసుపత్రి సమస్యల వలయంలో సతమతమవుతుందని ప్రభుత్వ ఆసుపత్రి లో నేలకొన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఐద్వా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిహెచ్ సి ఆసుపత్రి లో పూర్తి స్థాయి లో వైద్యులను నియమించాలని కోరారు. ప్రతిరోజూ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు చికిత్స నిమిత్తం ఆసుపత్రి కి వస్తే వైద్యులు లేకపోవడం మూలంగా సకాలంలో వారికీ వైద్యం అందడంలేదని అన్నారు. రోగుల సంఖ్య పెరగడంతో ఆసుపత్రి లో సౌకర్యాలు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం తో ఆసుపత్రి కి వస్తున్న ప్రజలకు వైద్యసేవలు అందటం లేదన్నారు. వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయడంలో స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు. డిమాండ్ల పరిస్కారం కై ఐద్వా నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరుకుందని తెలిపారు. అనంతరం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో గార్ల పురవిధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. దీక్షలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా, మండల అధ్యక్ష,కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, నాయకులు సిహెచ్ మౌనిక, టి.రమా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**- పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించాలి**
**- రోజు కూలి రూ 600 ఇవ్వాలి**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ రాజన్న, ఆల్వాల వీరయ్య**





**మహబూబాబాద్ /గార్ల /జులై 17/అక్షరం న్యూస్:** ప్రస్తుత ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మండల రాజన్న,అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలో కూలిరెట్ల పెంపు కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య మాట్లాడుతూ, 1948 కనీస వేతనాల చట్టప్రకారం పతి రెండు సంవత్సరానికోసారి పెరిగిన ధరలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనిస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలి,కానీ ప్రభుత్వాలు ఆ పని చేయడం లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్,నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,వీటిని కొని తినలేని పరిస్థితిలో వ్యవసాయ కార్మికులు అర్ధాకలతో జీవనం సాగిస్తున్నారన్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికంగా రావడం వల్ల సంవత్సరంలో 80 రోజుల నుండి 100 రోజుల వరకే పని దొరుకుతున్నది మిగతా రోజులు వలసలు పోవడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది వ్యవసాయ కార్మికుని కుటుంబంలో విద్యా వైద్యం ఖర్చులు భరించలేని భారంగా మారాయని,స్కూల్ ఫీజులు, పుస్తకాల ధరలు, మందుల ధరలు, ఆసుపత్రి ఫీజులు, సెల్ఫోన్, టీవీ చార్జీలు పెంచి పేదలను మరింత పేదలుగా మారుస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ, కనీస వేతనాలు అమలుకు జిల్లా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు రెవిన్యూ డిపార్ట్మెంట్ ద్వారా గ్రామాల్లో డప్పు చాటింపులు చేసి విస్తృత ప్రచారం చేసి కనీస వేతనాలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు ఎన్ మోహన్,సిలాన్,మారయ్య, వెంకటమ్మ,పుష్ప,సుగుణ, సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు...





**- భక్తిశ్రద్ధలతో భక్తుల పూజలు ..**

**ఖమ్మం/వైరా జూలై 17 (అక్షరంన్యూస్):** వైరాలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయం లో వరసిద్ధి వినాయక మందిరం శ్రీ హరిహరసత అయ్యప్ప క్షేత్రంలో సాయిబాబా మందిరంలో మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో శివాలయాల్లో ఆషాడ మాస శుక్లపక్షం లో పౌర్ణమి ముందు వచ్చిన తొలి ఏకాదశి పండుగను భక్తిశ్రద్ధలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప క్షేత్రంలో ఉన్న ఆరు దేవాలయాల్లో ఏకాదశి పురస్కరించుకొని అభిషేకాలు పూజలు నిర్వహించారు. వరసిద్ధి వినాయక మందిరంలో బుధవారం స్వామివారికి పట్టు వస్త్రాలతో అలంకరించి అభిషేకం నిర్వహించారు. తొలి ఏకాదశి రోజున భక్తులు తెల్లవారుజామున లేచి తల స్నానం చేసి పూజా మందిరం అలంకరించి మహావిష్ణువు లక్ష్మీదేవిని పూజించారు. ఆలయాల్లో మందిరాల్లో పేలాలు పిండిని ప్రసాదంగా భక్తులకు అందించారు. వినాయక మందిరంలో శ్రీ సాయి వాసవి మహిళా భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. సాయిబాబా మందిరంలో బాబా వారికి తులసి దళార్చన గోపూజ ఏకాదశి విశిష్ట సేవలతో సకల దేవతల అర్చన నిర్వహించారు. అనంతరం సాయి మాల ధారణ భక్తులు పట్టణంలో భిక్షాటన నిర్వహించారు. వరసిద్ధి వినాయక మందిరం ఏకాదశి అభిషేకాల పూజా కార్యక్రమాల్లో వినాయక మందిరం చైర్మన్ వెంపటి రంగారావు రాజేశ్వరి దంపతులు కోశాధికారి రంగా సత్యనారాయణ వాసవి దంపతులు చంద్రశేఖర్ రెడ్డి రాజేశ్వరి దంపతులు కట్ల రంగారావు పావని దంపతులు మాదినేని దుర్గప్రసాద్ సునీత దంపతులు. కొదుమూరి రవి భాగ్యలక్ష్మి దంపతులు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు శేష కుమారి నూకల అన్నపూర్ణ రాయల లలిత రాయల రోజా గజ్జల మణెమ్మ గుంటిరవి పద్మ వై.శ్రీదేవి కట్ల సంతోష్ నాగుబండి రామారావు పోలా వేణు వై బుచ్చి రామారావు తదితరులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ దరఖాస్తు తేదీ జూలై 31 వరకు పొడిగింపు

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -17 అక్షరం న్యూస్:** హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ప్రభుత్వ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా 10 నెలల పాటు ఇవ్వనున్న యు.పి.ఎస్.సి.-సివిల్ సర్వీసెస్ 2025 ప్రిలిమినరీ, మెయిన్స్ ఉచిత కోచింగ్ కొరకు దరఖాస్తు తేదీ గడువును జూలై - 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్సీ అభ్యర్థులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకొని https://studycircle.cgg.gov.in/TGSWCSATRegistration24.do లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు స్టడీ సర్కిల్ వెబ్సైట్ tsstudycircle.co.in ను చూడాలని ఎం. నాగలైశ్వర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మొహర్రం వేడుకలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 17 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాంపల్లి గ్రామంలో బుధవారం రోజున జరిగిన మొహరం వేడుకలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసాల శ్రీనివాస్ మాట్లాడుతూ. ముస్లిం సోదర సోదరీమణులకు మొహర్రం శుభాకాంక్షలు తెలియజేస్తూ. హిందువులు,ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది. నాటి కాలంలో ఇమామ్ హసన్, ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుంది. త్యాగాలకు గుర్తుగా రాష్ట్రవ్యాప్తంగా హిందూ, ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రంను నిర్వహిస్తున్నారు. "పీర్ల పండుగ" పేరుతో తెలంగాణలో హిందూ, ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలుస్తుంది. హిందువులు హసన్, హుస్సేన్ లను ఆశన్న, ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ, నాటి వారి త్యాగాలను పేరుపేరునా కీర్తిస్తూ, త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాలపై నడుస్తారు. గంగా జమున తెహజీబ్ కు ప్రతీకగా నిలిచి, దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నిలుపుతుందన్నారు. ఇట్టి కార్యక్రమములు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డు డాక్టర్ వాసాల శ్రీనివాసు తోపాటు మున్నా, షఫీ, జావీద్, డి.తిరుపతి, మల్లేష్, ఎన్,రవి మరియు ముస్లిం సోదరులు పాల్గొనడం జరిగింది.

## రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

**- నేటి నుంచి లక్ష లోపు రుణాలు మాఫీ ప్రారంభం**



**జ్యోతి నగర్ జులై 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రైతులకు లక్ష లోపు రుణమాఫీ కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని రామగుండం మండల వ్యవసాయ అధికారిక ప్రకాష్ సహాయ అధికారి హరీష్ తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము మరియు లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు అని వారు పేర్కొన్నారు.లిలి రైతు వేదికలి ద్వారా రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించొచ్చు మరియు వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం ) ద్వారా రుణమాఫీ రైతుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేయడం జరుగుతుంది.రుణమాఫీ డబ్బులు విడుదలైన రోజునే రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు జరుపుకోనున్నారు.ఇట్టి కార్యక్రమంలో అభ్యుదయ రైతులు, బ్యాంకు ప్రతినిధులు ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాల్గొంటారు.కావున రైతులు తప్పనిసరిగా అధిక సంఖ్య లో ఇట్టి కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

## ఘనంగా మొహరం ఉత్సవాల వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 17 అక్షరం న్యూస్:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో లో ఘనంగా పీరిల్ల పండగ సంబరాలు జరుపుకున్నారు. కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల మొహరం పండుగను శివసత్తులతో కలిసి ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రధాన పూజారి ముజాహిద్ బేగ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తులు మాట్లాడుతూ, శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటున్నారు. 9 రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం




**ఖమ్మం/ తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్):** రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ అంశాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని పిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నేడు మొదటిసారి లక్ష రూపాయలు వరకు రుణం తీసుకున్న రైతులందరికీ రుణ విముక్తులను చేసేందుకు ప్రభుత్వపరంగా ఆయా రైతు రుణ ఖాతాలలో నిధులు నేడు జమ చేయనుంది నెలాఖరు లోపల లక్షన్నర రూపాయలు రుణం తీసుకున్న రైతులందరినీ రుణ విముక్తుల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా ఆగస్టు 15వ తేదీ లోపల రెండు లక్షల రూపాయల వరకు రుణం తీసుకున్న రైతులందరికీ ఏకకాలంలో ఆయా రైతు రుణ ఖాతాలలో నిధులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ప్రజాభవన్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, టీపీసిసి అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్, గౌరీ సతీష్ తదితరులు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# ఎన్టిపిసి ఏరియాలో ఘనంగా మొహరం వేడుకలు





**జ్యోతి నగర్ జులై 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రజలు కులమతాలకతీతంగా పిరిలను దర్శించుకున్నారు. ఎన్టిపిసి మల్కాపూర్ చల్లపల్లి రామయ్య పల్ శ్రీనగర్ కాలనీ పోరాటపల్లి మేడిపల్లి కాశిపల్లి తదితర గ్రామాల్లో 10 రోజులుగా పీరీలను ప్రతిష్టించి పూజలు చేశారు. మంగళవారం పీరీలను వీధుల్లో ప్రదర్శించారు

ఈ సందర్భంగా ప్రజలు పీరీలను దర్శించుకుని కుడతలు బెల్లం సమర్పించుకున్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మొహరం వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయి. గోదావరిఖని చౌరస్తాలో పీరీల ప్రదర్శన తిలకించడానికి వందలాదిమంది కార్మికులు కార్మిక కుటుంబాలు హాజరయ్యాయి.

# బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**- నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి**
**- గిరిజన చట్టాలను కాపాడాలి**
**- అటవీ నియమాల చట్టం రద్దు చేయాలి**
**- తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్**



**మహబూబాబాద్/గార్ల /జులై 17/అక్షరం న్యూస్:** అపార ఖనిజ సంపద కలిగిన బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి, ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని,దేశంలో గిరిజన హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని, గిరిజన చట్టాలను కాపాడే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం స్థానిక పేరుమల్ల జగన్నాథం భవనంలో బానోత్ వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భూక్యా హరినాయక్ మాట్లాడుతూ, పోడు భూముల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న సమస్యను పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. అటవీ నియమాల చట్టంతో గిరిజన చట్టాలకు భంగం కలిగే ప్రమాదం ఉందని వెంటనే అటవీ నియమాలు చట్టాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన విభజన చట్టంలో బయ్యారం హక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టి ఏజెన్సీ ప్రాంత గిరిజన బిడ్డలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రైవేట్ స్కూలుకు కేటాయించే సీట్ల సంఖ్యను పెంచాలని, స్కాలర్షిప్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలో పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోరారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కేలూత్ సాయికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, శాంతి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు జి పార్వతి, ఎల్ శ్రీను నాయక్, బి ఫుల్ సింగ్ నాయక్, సీతారాం నాయక్, దేవా నాయక్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిని తలపిస్తున్న తల్లాడ పల్లె ప్రకృతి వనం..






**- ఏళ్ల తరబడి ఉన్న అందుబాటులోకి రాని పల్లె ప్రకృతి వనం..**
**- మొక్కలు ఎండిపోయి, వర్షపు నీటితో బురదమయంగా వనం..**
**- ప్రజాధనం వృధా అవుతున్న పట్టించుకోని అధికారులు..**







**ఖమ్మం/ తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్):** తల్లాడ పల్లె ప్రకృతి వనం అడవిని తలపిస్తుంది. గత ప్రభుత్వం లక్షలాది రూపాయలు హెచ్చించి తల్లాడ చెరువు పక్కన ఈ పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. తల్లాడతో పాటు మంగాపురం, గాంధీ నగర్ తండా, నారాయణపురం, నాలుగు గ్రామాలకు ఏర్పాటు చేశారు. ప్రజలు ఉదయం, సాయంత్రం ఆహ్లాదకరంగా ఉండేందుకు వాకింగ్ చేసేందుకు కుటుంబ సభ్యులందరికీ కాసేపు సేదదీరెందుకు ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేశారు. దీనిని తల్లాడ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా వదిలేశారు. ఏళ్ల తరబడి పిచ్చి మొక్కలు, గడ్డితో ఎండిపోయిన మొక్కలతో చుట్టూ వర్షపు నీరుతో దర్శనమిస్తుంది. పల్లె ప్రకృతి వనం ప్రజలకు అందుబాటులోకి తేకుండా సరైన స్థలం కాకపోవటం వల్ల పిచ్చి గడ్డి, మురికినీరుతో వృధాగా పల్లె ప్రకృతి వనం వృధాగా మరుగున పడింది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి మండల అధికారులపై తగు చర్యలు తీసుకొని పల్లె ప్రకృతి వనాన్ని అందుబాటులోకి తెచ్చి సౌకర్యాలు కల్పించి ప్రజలకు కోరుతున్నారు.

# వనమహోత్సవంలో నాటేందుకు తల్లాడలో మొక్కలు కరువు..






**- జులైలో నాటాల్సిన మొక్కలు కానరాని నర్సరీ..**



**ఖమ్మం/తల్లాడ జూలై 17 (అక్షరంన్యూస్):** తెలంగాణ ప్రభుత్వం మనం మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కలు నాటాలని ఆదేశాలు జారీ చేశారు. తల్లాడ లో అధికారుల తీరు ఏమాత్రం అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. తల్లాడ నర్సరీని పట్టించుకున్న, సందర్శించిన దాఖలాలు కనిపించడం లేదు. తల్లాడ మేజర్ పంచాయతీ నర్సరీ అధ్వానంగా తయారయింది. జూన్ లో మొక్కలతో కళకళ డాల్సిన నర్సరీ మొక్కలు లేక మోడులతో వెలవెల పోతుంది. జులైలో వనం మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే సమయం ఆసన్నమైనప్పటికీ అధికారులు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటివరకు మండల కేంద్రమైన తల్లాడలోనే మొక్కలు నాటే పరిస్థితి లేదు. అసలు నర్సరీని అధికారులు పట్టించుకున్న పాపాన పోవటం లేదు. వర్షపు నీరు వస్తే చుట్టుపక్కల నీరు చేరి దుర్గంధం వెదజల్లుతుంది. నర్సరీలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. వన మహోత్సవంలో భాగంగా ఇటీవల సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి తల్లాడ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆ మొక్కలు కూడా తల్లాడ నర్సరీ నుండి కాకుండా ఎక్కడివో అప్పటికప్పుడు తీసుకొచ్చి వేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సరీలో ఎండ, కోతులు రక్షణకు షెడ్డు చుట్టూ క్లాత్ ఏర్పాటు చేయాల్సి ఉండగా అవి అసంపూర్తిగా వదిలేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించారు. అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతులమీదుగా సత్తుపల్లిలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. జిల్లాలో మంత్రుల పర్యవేక్షణలో ఊరూరా మొక్కలు నాటించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మంత్రులు సత్తుపల్లి నియోజకవర్గంలో నాటినప్పటికీ ఆ నియోజకవర్గంలో ఉన్న తల్లాడ మండలంలో మొక్కలు నాటడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు తీరు మార్చుకోవాలని, లేనిపక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని ఈ ప్రాంతవాసులు తెలియజేస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609